సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం | 16 జనవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 85
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.తదియ తె.4.21 వరకు, ఆశ్లేష మ.12.02, వర్జ్యం రా.12.42 నుంచి 2.23 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు

## నౌకాదళ అమ్ముల పొదిలో
# 3 అస్త్రాలు



భారత నౌకాదళ అమ్ముల పొదిలోకి తాజాగా మరో 3 అస్త్రాలు చేరాయి. ముంబయిలోని నేవల్ డాక్ యార్డులో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. అధునాతన యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ నీలగిరి, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. వీటి రాకతో నౌకాదళ బలం మరింత పటిష్టం కానుంది. ఒకేసారి 3 యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలోనే తొలిసారి. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోన్న భారత్‌కు ఇది పెద్ద ముందడుగే అని చెప్పాలి.

6 లో

- 21వ శతాబ్దపు వైపు భారత నావికాదళం అడుగులు
- ప్రపంచంలో ప్రధాన సముద్ర శక్తిగా భారతదేశం ఎదుగుతోంది
- విశ్వానికి విశ్వసనీయమైన భాగస్వామిగా మనది ప్రత్యేక స్థానం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో మరింత పటిష్టంగా మనదేశం
- భూమి, నీరు, గాలి, లోతైన సముద్రం అనంతమైన అంతరిక్షం ఎక్కడైనా రెడీ
- ప్రతిచోటా దేశ ప్రయోజనాలను కాపాడుతూ ముందుకు సాగటమే లక్ష్యం
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

---

### లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5 లో

- 224 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 37 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 4.36 శాతం పెరిగిన జొమాటో

---

### ఘనంగా మహా
## కుంభమేళా



6 లో

- 3.50 కోట్లకుపైగా భక్తులు పవిత్ర స్నానాలు
- పవిత్ర సంగమంలో స్నానమాచరించిన సాధువులు, అఘోరాలు, భక్తులు
- ఉత్తరప్రదేశ్ పోలీసులు భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

---

## కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం ప్రారంభం

- 47 ఏళ్ల తర్వాత.. దేశ రాజధాని ఢిల్లీలో నూతన కేంద్ర కార్యాలయం
- వేడుకగా జరిగిన ప్రారంభోత్సవం
- రిబ్బన్‌ను కత్తిరించిన సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు



6 లో

---

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి టెక్ దిగ్గజాలు

- టెస్లా అధినేత ఎలాన్ మస్క్
- అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్, మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ హాజరు

*ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది.*



6 లో

---

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

---

### తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో
## బలంగా వాదించాలి

**ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణలోకి తీసుకోవాలి**

- గోదావరి - బనకచర్లపై అభ్యంతరాలతో జలశక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



7 లో

*తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృాఎష్ణా జల వివాదాల ట్రైబ్యునల్- (కేడబ్ల్యూడీటీ-) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.*

---

### కేటీఆర్ క్వాష్‌కు
## సుప్రీం నో



3 లో

- ఫార్ములా ఈ రేసు కేసులో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు
- హై కోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసిన ధర్మాసనం

---

### బాబు బెయిల్ రద్దు పిటిషన్
## డిస్మిస్

- సుప్రీంలో ఏపీ సిఎం చంద్రబాబుకు భారీ ఊరట
- స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని స్వర్ణాంధ్ర పత్రిక రిపోర్టర్ పిటిషన్ కొట్టివేత

*సుప్రీంకోర్టులో సీఎం చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గతంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది.*



2 లో

---

## అంతా ఇంతే!




హమ్మయ్యా... మన కార్యకర్తలందరూ సంక్రాంతి సంబరాలు చేసుకున్నాకే ఈ విషయం తెలిసింది

---

### తెలంగాణాకు అన్యాయం
## జరుగనివ్వం



3 లో

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయి
- ఆ వాదనను ఇప్పుడు ఏకీభవించడం లేదు
- సుప్రీం కోర్టులో నేటి నుంచి కృష్ణా ట్రిబ్యునల్‌పై వాదనలు
- బలమైన వాదనలు వినిపించాలని ఏజీ, సుప్రీం న్యాయవాదిని కోరిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

---

### కమల దళపతి ఎంపికకు
## రంగం సిద్ధం

- పలువురు దరఖాస్తు
- అధిష్టానం పరిశీలనలో ముగ్గురు
- పరిశీలనలో వైజాగ్ మాధవ్, నెల్లూరు సురేష్ రెడ్డి, శ్రీకాళహస్తి కోలా ఆనంద్
- పురందేశ్వరికి పదోన్నతి



బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముగింపుదశకు చేరుకొంది . సభ్యత్వ ప్రక్రియతో ప్రారంభమైన సంస్తాగత ఎన్నికల ప్రక్రియ ఇక జిల్లా అధ్యక్షుల ఎంపికతో ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక, ఆ తరువాత జాతీయ అధ్యక్ష ఎంపికతో ముగియనుంది.

వివరాలు-7లో

---

### హోరెత్తించిన సంక్రాంతి
## సంబరాలు

- పాతికేళ్ల తరువాత అంబరాన్ని అంటిన పెద్ద పండుగ
- కోడిపందేలు, సినీ రికార్డింగ్ డాన్సులు, కోట్లలో పేకాట, జూదం
- రాయలసీమ నుంచి తరలివచ్చిన జన సందోహం
- బరులు ప్రారంభించిన శాసన సభ్యులు
- సంబరాల్లో మునిగి తేలిన సీఎం బాబు, లోకేష్, కుటుంబ సభ్యులు

*ఏపీలో సంక్రాంతి సంబంరాలు అంబరాన్ని తాకాయి. పాతిక సంవత్సరాల తరువాత ఇంత పెద్ద ఎత్తున జరిగాయని పెద్దలు చెబుతున్నారు. చిన్నా, పెద్దా అనే వ్యత్యాసం లేకుండా మహిళలు సైతం ఈ సంబరాల్లో పాల్గొన్నారు.*



2 లో

---

### స్వాతంత్ర్యంపై భాగవత్ వ్యాఖ్యలు
## దేశద్రోహమే



6 లో

- రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు
- ప్రతి భారతీయుడినీ అవమానించారని ఆగ్రహం

*అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.*



# స్కిల్ కేసులో సుప్రీం తీర్పుపై టీడీపీ నేతల రియాక్షన్

అమరావతి : స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం వేసిన పిటిషన్ను సుప్రీం కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ వర్గాలు స్పందిస్తూ.. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలనుకున్న వైసీపీకి సుప్రీం కోర్టులో చుక్కెదురైందన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సీనియర్ లాయర్లను నియమించినా సుప్రీంకోర్టులో వైసీపీ భంగపాటుకు గురైందని టీడీపీ వర్గాలు వ్యాఖ్యలు చేశాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుపై హైకోర్టు ఇచ్చిన బెయిల్ను రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లి వైసీపీ భంగపడిందని టీడీపీ లీగల్ సెల్ పేర్కొంది.

ఛార్జి సీటు ఫైల్ అయి టెక్నికల్ గ్రౌండ్స్లో రిటర్న్ అయి, బెయిల్ కూడా వచ్చి ఏడాదిన్నర దాటిందని ఈ సందర్భంగా తెలుగు దేశం నేతలు గుర్తు చేశారు. అందువలనే ఇంటర్ లోకేటరీ పిటిషన్పై వాదనలు వినడానికి కూడా ధర్మాసనం ఇష్టపడలేదని టీడీపీ న్యాయవాదులు పేర్కొన్నారు. అక్రమ కేసు పెట్టడమే కాకుండా అక్రమ కేసులో బెయిల్ రద్దుకు కూడా తెగించిన వైసీపీ అనుకూల నేతల కుట్రలను సుప్రీంకోర్టు చిత్తు చేసిందని వ్యాఖ్యలు చేశారు.

అత్యున్నత న్యాయస్థానం ముందు వైసీపీ నవ్వులు పాలయిందని, వ్యాజ్యంలో సంబంధం లేని వ్యక్తులు తల దూర్చడానికి వీల్లేదని నిర్ద్వందంగా సుప్రీం కోర్టు తిరస్కరించిందని టీడీపీ వర్గాలు పేర్కొన్నాయి. ఇది రాష్ట్రానికి అక్రమ కేసులో అన్యాయంగా ఇరికించబడ్డ వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన విషయమని.. ఈ కేసుతో మీకేం సంబంధమని వ్యాజ్యం దాఖలు చేసిన వారిని ధర్మాసనం సూటిగా ప్రశ్నించిందన్నారు. ప్రభుత్వ అధినేత అయి కూడా కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి కేసును ఉపసంహరించే ప్రయత్నం చేయటం లేదు కదా అని పిటిషనర్ను సూటిగా సుప్రీం కోర్టు ప్రశ్నించిందని టీడీపీ నేతలు గుర్తు చేశారు.

# బాబు బెయిల్ రద్దు పిటీషన్ డిస్మిస్

**● సుప్రీంలో ఏపీ సిఏం చంద్రబాబుకు భారీ ఊరట ● స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని స్వర్ణాంధ్ర పత్రిక రిపోర్టర్ పిటీషన్ కొట్టివేత ● మీరు ఎవరు..? దీనికి మీకేం సంబంధం..? అని పిటీషనర్ని నిలదీసిన సుప్రీం ● మరో ఇది రిపీట్ అయితే బాగుండదని ధర్మాసనం వార్నింగ్ ● పిటిషన్ కొట్టివేసిన జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం**



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో సీఎం చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గతంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరవు న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. 2023 నవంబర్ లో ఏపీ హైకోర్టు చంద్రబాబు కు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్ డిస్మిస్ చేస్తూ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచించింది. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్ లోకేటరి అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక రిపోర్టర్ అయిన బాల గంగాదర్ తిలక్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు ఎవరు..? దీనికి మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్నత అర్హత ఏంటి..? అని నిలదీసింది. బెయిల్ మ్యాటర్లో మీరు ఎలా పిటిషన్ వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఫైర్ అయ్యింది. మరో ఇది రిపీట్ అయితే బాగుండదని రిపోర్టర్ను ధర్మాసనం వార్నింగ్ ఇచ్చింది. ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ ను డిస్మిస్ చేసింది.

## జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపై సీఎం బాబు దిగ్భ్రాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృాఎతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా ప్రసాద్ ఎంతో పేరు తెచ్చుకున్నారని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనపై ధైర్యంగా గళమెత్తి అన్ని వర్గాల మన్ననలు పొందారని అన్నారు. రాజకీయ పరిణామాలపై టీవీ చర్చల్లో లోతైన విశ్లేషణతో ప్రజాపక్షాన పనిచేశారని, తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. నిత్యం తన విశ్లేషణలతో, రాతలతో సమాజ హితం కోసం పనిచేసిన ప్రసాద్ మృాఎతి తనకు తీవ్ర విచారం కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన సిఎం...వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గోశాల ప్రసాద్ మరణం తీరని లోటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీనియర్ జర్నలిస్ట్,దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఆరాధన పత్రిక సంపాదుకులు గోశాల.ప్రసాద్ మరణం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేవారు. పాత్రికేయులుగా సుదీర్ఘ కాలం పని చేసిన ప్రసాద్ సమాజ హితం కోసం కృాఎషి చేశారని చెబుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీని కలిసిన ఏపీసీసీ చీఫ్ షర్మిల



ఢిల్లీ: ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీ లోని ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిన్ననే ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 9ఏకోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృాఎష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించుకున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది అంటూ ట్వీట్ చేశారు.

## మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

**● నారావారిపల్లెకు వెళ్లిన మంచు మనోజ్, మౌనిక ● లోకేశ్‌తో 45 నిమిషాల పాటు గడిపిన మనోజ్ ● మంచు కుటుంబ గొడవల్లో ఏ వర్గం వైపు లేకుండా వ్యవహరిస్తున్న నారా కుటుంబం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హీరో మంచు మనోజ్ బుధవారం నారావారిపల్లెకు చేరుకున్నారు. విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. నిన్నటి నుంచి మోహన్ బాబు కాలేజీ వద్ద, నారావారిపల్లె వరకు మంచు ఫ్యామిలికీ సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఓవైపు మనోజ్, విష్ణు ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే నిన్న రాత్రికి రాత్రి మంచు మనోజ్‌కు సంబంధించి ఫ్లెక్సీలను తొలగించేశారు. సుమారు వంద వరకు ఉన్న ఫ్లెక్సీలను తొలగించేశారు. ఈ క్రమంలో మనోజ్ కాలేజ్‌కు వస్తున్నారనే సమాచారంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం నుంచి మనోజ్ పర్యటన అత్యంత ఉత్కంఠను రేపుతోంది. అయితే మంచు మనోజ్ నేరుగా నారా వారిపల్లెకు చేరుకుని నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. మరోవైపు ఈరోజు ఉదయం నుంచి మోహన్ బాబు తిరుపతి కాలేజ్ వద్ద తీవ్ర ఉద్రిక్త చోటు చేసుకుంది. మోహన్ బాబు కాలేజ్‌కు మనోజ్ వస్తారన్న సమాచారంతో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే మంచు మోహన్ బాబు, విష్ణు కాలేజ్ వద్దే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. మరోవైపు మంచు మనోజ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతి భద్రతల దృాఎష్ట్యా మోహన్ బాబు కాలేజీలోకి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. న్యాయస్థానంలో కేసు ఉన్న కారణంగా కాలేజీ ప్రాంగణంలోకి మనోజ్‌కు అనుమతి లేదని కోర్టు ఉత్తర్వులు మనోజ్‌కు పోలీసులు అందజేశారు. పోలీసులు నోటీసులు ఇవ్వడంతో కాలేజీలోకి వెళ్లకుండానే మనోజ్ నారావారీ పల్లెకు చేరుకున్నారు. లోకేష్‌తో భేటీ అనంతరం తిరిగి రంగంపేటలో జల్లికట్టు జరగనున్న ప్రాంతంకీ మనోజ్ వెళ్లనున్నారు. మరోవైపు మనోజ్ కాలేజ్‌లోకి రావొద్దంటూ మోహన్ బాబు ఇప్పటికే కోర్టులో ఇంజెక్షన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుని అనుమతినిచ్చింది. దీంతో మనోజ్ కాలేజ్ వద్దకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. కాలేజ్‌కు ఉన్న నాలుగు గేట్ల వద్దకు మనోజ్ వెళ్లి.. అక్కడి పోలీసులతో మాట్లాడారు. వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఈ వ్యవహారం మొత్తాన్ని తన ప్రైవేటు సెక్యూరిటీ, కెమెరామెన్‌లతో వీడియో తీయించారు మనోజ్. మనోజ్ పాటు ఆయన భార్య మౌనిక కూడా కాలేజీ వద్దకు వెళ్లారు. అయితే కాలేజ్‌లోకి అనుమతి లేకపోవడంతో అక్కడి నుంచి నారావారిపల్లెకు వెళ్లిన మనోజ్.. భార్యతో కలిసి మంత్రి లోకేష్‌ను కలిశారు.



## తెలుగు రాష్ట్రాల హైకోర్టుల జడ్జిలుగా ఆరుగురి పేర్లు

### సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

డిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టు కు నలుగురు, ఏపీ హైకోర్టు కు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

## తిరుమలలో ఘనంగా పార్వేట ఉత్సవం



తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవము బుధవారం ఘనంగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ వ ం ల య ం ప్ప స్వా మి వా ర ం తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీ కృాఎష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపము నందు పుణ్యాహము, ఆరాధన, నివేదనము జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదారులైన తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి.శ్రీ కృాఎష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేవుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు.అంతకు ముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామివారి సంకీర్తనలు ఆలంపించారు.తరువాత శ్రీ మలయప్ప స్వామివారి తరవున కొందరు అర్చకులు ముందునకు కొంత దూరము పరుగెత్తి మూడుసార్లు ఈటెను విసరడం జరిగింది. ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవము ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీఓ లోకనాథం, ముఖ్య అర్చకులు కిరణ్ స్వామి, పేష్కార్ రామకృాఎష్ణ, పారుపత్తేదారు బాలసుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## హోరెత్తించిన సంక్రాంతి సంబరాలు

**● పాతికేళ్ల తరువాత అంబరాన్ని అంటిన పెద్ద పండుగ ● కోడిపందేలు, సినీ రికార్డింగ్ డాన్సులు, కోట్లలో పేకాట, జూదం ● రాయలసీమ నుంచి తరలివచ్చిన జన సందోహం ● మహిళలు సైతం కోడిపందేలు, పేకాటల్లో పాల్గొన్నారు ● గ్రామాలన్నీ సందడి వాతావరణం ● బరులు ప్రారంభించిన శాసన సభ్యులు ● సంబరాల్లో మునిగి తేలిన సీఎం బాబు, లోకేష్, కుటుంబ సభ్యులు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో సంక్రాంతి సంబంరాలు అంబరాన్ని తాకాయి. పాతిక సంవత్సరాల తరువాత ఇంత పెద్ద ఎత్తున జరిగాయని పెద్దలు చెబుతున్నారు. చిన్నా, పెద్దా అనే వ్యత్యాసం లేకుండా మహిళలు సైతం ఈ సంబరాల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ రీతిలో కొందరు వీటిని నిర్వహిస్తే మరి కొందరు కోడి పందేలు, పేకాట, జూదం,సినీ రికార్డింగ్ డ్యాన్సులు వంటి కార్యక్రమాల్లో మునిగి తేలారు. ఏపీ ప్రభుత్వం కూడా ఫెద్ద ఈవెంట్ లా భావించింది. ఎక్కడా ఎటువంటి ఆటంకాలు, నిబంధనలు విధించలేదు. అయితే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించింది. సాంప్రదాయ రీతిలో గంగిరెద్దులు, మేళ తాళాలు, లోగిళ్లలో ముగ్గులు, గొబ్బెమ్మలు, ముగ్గులు వంటివి జరిగాయి. అయితే ఈ సంవత్సరం ఈ సాంప్రదాయాలతో పాటు ఎంటర్ టైన్ మెంట్ కార్యక్రమాలు జోరందుకున్నాయి. మూడు రోజుల పాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృాఎష్ణా, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలోనూ కోడిపందేలు, జూదం, రికార్డింగ్ డ్యాన్స్ లు అనుకోని విధంగా జరిగాయి. ఇక ఉత్తరాంధ్ర జిల్లాలు, రాయలసీమ జిల్లాల్లో కోడిపందేలు సాధారణం కంటే ఎక్కువగానే జరిగాయి.



**అనూహ్యంగా అతిథులు**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు అతిథులు అనుకోని సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి సంవత్సరం సాధారణ స్థాయి అంటే వేలల్లో మాత్రమే అతిథులు వచ్చే వారు. ఈ సారి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న వారు చాలా మంది వారితో పాటు వారి స్నేహితులు, సన్నిహితులను తీసుకొచ్చారు. వీరి కోసం వారం రోజులు ముందు నుంచే కొన్ని ఇళ్లు ఖాళీ చేసి ఉంచారు. ఈ సారి హోటళ్లు పూర్తిగా నిండాయి. అవే కాకుండా ప్రత్యేకించి అతిథుల కోసం విడిది ఇళ్లు ఏర్పాటు చేయించడం ఇది మొదటి సారని పలువురు స్థానికులు చెప్పారు. చాలా మంది ఎప్పుడూ అనుభవించని ఆనందాన్ని ఈ సంక్రాంతి సంబరాల్లో అనుభవించారు.

సంక్రాంతి అనగానే కోడి పందేలు వేయడం, పోలీసులు రావడం, పందేలు వేసే వారిని, పై పందేలు కాసే వారిని తరిమి పట్టుకోవడం ఇప్పటి వరకు చూశాము. కొన్ని సార్లు పోలీసులు తరిమితే చెరువులోకి దూకి చనిపోయిన వారు కూడా ఉన్నారు. ఈ సారి పోలీసులు కోడి పందేల బరుల వద్ద ఎవ్వరూ కనిపించలేదు. స్థానిక మహిళలతో పాటు ఇళ్లకు వచ్చిన బంధువుల మహిళలు కూడా కోడి పందేలు చూసేందుకు ముందు కొచ్చారు. కొందరు విదేశాల్లో ఉండే ఎన్ఆర్ఐలు, వారితో పాటు విదేశీయులు పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చారు. వారు ఈ కోడి పందేల సరదాలు చూసి పట్టలేని ఆనందం వ్యక్తం చేశారు. చాలా సార్లు టీవీల్లో చూస్తుంటాం. ప్రత్యక్షంగా బరులకు దగ్గరగా కూర్చుని కోడి పందేలు చూడటం ఇదే మొదటి సారని ఎన్ఆర్ఐలు చెబుతూ సంభ్రమాశ్చర్యాలు వ్యక్తం చేశారు.

కోడి పందేలు వేయడం అంటే చట్ట విరుద్ధమని ఇన్నేళ్ల కాలంలో ఎవ్వరు కోడి పందేలు బహిరంగంగా వేయటం లేదు. అయితే ఈ సంవత్సరం తెలుగుదేశం, జనసేన ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కోడి పందెవు వుంజులు చంకలో పెట్టుకుని వందేలు ప్రారంభించారు. ప్రధానంగా దెందులూరు నియోజకవరంలోని దుగ్గిరాల వద్ద జాతీయ రహదారి పక్కన సుమారు కోటి రూపాయలతో కోడి పందేల బరిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏర్పాటు చేయించారు. అక్కడ ఆయనే కోడి పందేలు ప్రారంభించారు. సమీపంలో కోడి పందేలకు వచ్చే వారికి ప్రత్యేకించి రెస్ట్ రూములు కూడా ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. ఉండి నియోజకవర్గంలోని పెద్దమీరం గ్రామం వద్ద శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృాఎష్ణ రాజు కోడి పందేల బరులు ఏర్పాటు చేయించారు. ఆకివీడులో కూడా రఘురామ్మ కోడి పందేల బరిని ఏర్పాటు చేయించారు. ఇవే కాకుండా ఇంకా పలు చోట్ల రఘురామ అనుచరులు కోడి పందేల బరులను ఏర్పాటు చేయించారు. రఘురామ దగ్గరుండి కోడి పందేలు ప్రారంభించారు.

**మహిళల ఆద్వర్యంలో బరులు**

ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన పార్టీకి చెందిన వీర మహిళలు ప్రత్యేకించి కోడి పందేల బరుల నిర్వాహకులుగా మారారు. నీరు బరులు ఏర్పాటు చేస్తే మగవారు నిర్వహణ బాధ్యతలు చూశారు. భీమవరం పట్టణానికి సమీపంలోని తాడేరు గ్రామంలో జనసేన పార్టీకి చెందిన వీరమహిళలు ప్రత్యేకించి కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. వీరే కాకుండా ఈ సారి తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి ఎవరికి వారు కోడి వందేల బరులు గీయించారు. చాలా మంది మహిళలు కోడి పెందోళ్లో యాక్టివ్ గా పాల్గొన్నారు.

## ఎస్వీ గోశాలలో ఘనంగా గోపూజ మహోత్సవం



తిరుపతి : తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో కనుమ పండుగ సందర్భంగా బుధవారం గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వేణుగానం, 8 నుండి 9 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం జరిపారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృాఎషభ పూజ, సాంస్కృాఎతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆతరువాత భక్తులకు శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేశారు . సాంస్కృాఎతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అథితులు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏపీలో బోగస్ పింఛన్‌లు కట్

### ప్రభుత్వం సంచలన నిర్ణయం!

అమరావతి : బోగస్ పింఛన్లపై ప్రభుత్వం దృాఎష్టి పెట్టింది. కోతే లక్ష్యంగా పావులు కదువుతోంది.కూటమి ప్రధాన హామీల్లో పింఛన్ల పెంపు ఒకటి. అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలకు పింఛన్ మొత్తం పెంచుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని పెంచి అమలు చేస్తున్నారు. అయితే కొత్త పింఛన్ల జోలికి మాత్రం ఇంతవరకు వెళ్ళలేదు. ఇప్పుడున్న వారిలో చాలామంది అనర్హులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి నివేదించారు. ముఖ్యంగా దివ్యాంగులకు సంబంధించి పింఛన్ల విషయంలో భారీగా అనర్హులు ఉన్నట్లు గుర్తించారు. అందుకే వైకల్య శాతాన్ని గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీ చేస్తున్నారు. ప్రత్యేక వైద్యుల బృాఎందం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి వైకల్య శాతాన్ని పరిశీలిస్తోంది. ఆరు దశల్లో పింఛన్ లబ్ధిదారుల వైద్య నిర్ధారణ పరీక్షలు జరిపి.. అనర్హులు ఉంటే తొలగించాలని భావిస్తోంది ప్రభుత్వం.

**ఫిర్యాదుల వెల్లువ**

గత ఐదేళ్ల వైసిపి హయాంలో వికలాంగ పింఛన్లకు సంబంధించి పెద్ద ఎత్తున అనర్హులకు అందించారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు కూడా వచ్చాయి. దీంతో పైలెట్ ప్రాజెక్టుగా భావిస్తూ ఎంపిక చేసిన సచివాలయాల్లో ప్రత్యేక సర్వే చేసింది ప్రభుత్వం. పెద్ద ఎత్తున బోగస్ పింఛన్లు వెలుగులోకి వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రత్యేక వైద్య బృాఎందాలను రంగంలోకి దించింది. అనర్హుల ఏరివేత టార్గెట్ చేసుకొని ఈ తనిఖీ కొనసాగుతోంది.

**తప్పుడు ధ్రువపత్రాలు**

ఎక్కడికక్కడే వైద్యులు వైకల్య శాతాన్ని పెంచుతూ సదరం సర్టిఫికెట్లు జారీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో వైసీపీ నేతల ఒత్తిడితో కొందరు వైద్యులు, వైద్యాధికారులు సదరం సర్టిఫికెట్లు జారీ చేశారు. అందులో వైకల్య శాతాన్ని అధికంగా రాశారు. తాజాగా తనిఖీల్లో అదే అంశం బయటపడుతోంది. మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం మందుల ఖర్చు కింద నెలకు 15 వేల రూపాయలు అందిస్తోంది. అయితే ఈ రకం పింఛన్ల విషయంలో భారీగా అనర్హులు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ ఇంటి వద్ద ఉంటున్న వారికి పదివేల రూపాయలు అందిస్తున్నారు. ఈ భాగంలో సైతం బోగస్ పింఛన్లు ఉన్నట్లు తెలుస్తోంది. 6000 రూపాయల పింఛన్ తీసుకుంటున్న వికలాంగుల విషయంలో కూడా అనర్హులు ఉన్నట్లు సమాచారం. వీటన్నింటిపై ఫుల్ క్లారిటీ రానుంది.

**ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారికి..**

మరోవైపు చాలామంది లబ్ధిదారులు ఇతర రాష్ట్రాల్లో( ) ఉంటున్నారు. ఇతర దేశాల్లో ఉన్నవారు సైతం పింఛన్లు పొందుతున్నట్లు తెలుస్తోంది. అటువంటి వారిపై ప్రత్యేక సర్వే చేపట్టారు. కేరళ తర్వాత అత్యధికంగా విదేశాల్లో ఉంటున్న వారిలో ఏపీ వారు అధికం. అందుకే ఇలా విదేశాలకు వెళ్లి ఉపాధి పొందుతున్న చాలామంది పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఆ జాబితాల నుంచి అనర్హుల పేర్లు తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.



## ఫిబ్రవరిలో తెలంగాణకు రాహుల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సూర్యాపేట లేదా ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రానున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఈ నెలాఖరు లోపు నామినేటెడ్, కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవులు భర్తీ చేయనున్నట్లు ఆయన సంచలన విషయాన్ని ప్రకటించారు. ఇవాళ (బుధవారం) ఏఐసీసీ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీకి వచ్చినట్లు టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రశంసించారని మహేశ్ కుమార్ చెప్పారు. జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, అధిష్ఠానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారని మహేశ్ గౌడ్ చెప్పుకొచ్చారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఇవాల్టి సమావేశంలో చర్చ జరిగిందని వెల్లడించారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పార్టీ పదవులు వరిస్తాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

ఎందుకనో ఈ మధ్యకాలంలో ఎక్కువ భాగం ఉమ్మడి కుటుంబాలలో ఆస్తుల కల హాలు పెరిగిపోయి ఉమ్మడి కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేసుకుంటూ కోర్టు గుమ్మం ఎక్కుతున్న దయనీయ,దౌర్భాగ్య స్థితి నేటి సమా జంలో పొడచూపుతున్నది అనే మాట సత్య దూరం కాదు.ప్రస్తుత ప్రజాస్వా మ్యం లో ఎక్కడ చూసిన,ఏ ఇంట చూసిన ఉమ్మడి కుటుంబసభ్యుల్లో కొంతమంది తనకు బొత్తిగా చెందని ఆస్తుల కోసం టక్కు, టమార విద్యలు ఉపయోగిస్తూ అడ్డ దార్లు తొక్కడం,వ్యవస్థ లోని,చట్టాలలోని లొసుగులను,లోపాలను తమకు ఆసరాగా చేసుకొని దొంగ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి మరీ ఒకరి ఆస్తులు మరొకరు అప్ప నంగా కోల్లగొట్టడం మితిమీరిపోయింది అనే మాట ఎవ్వరూ కాదనలేని అక్షర సత్యం. మన పెద్దలు సెలవు ఇచ్చినట్లు ' వినాశకాలే విపరీతబుద్ది 'లా అన్న ఆస్తు లను తమ్ముడు ఉన్నఫలంగా కొల్లగొట్టడం, తమ్ముడి ఆస్తులను అన్న గారు అన్యా క్రాంతంగా స్వాధీనం చేసుకోవడం, బరితెగించి అక్రమంగా వశపరచుకోవడం అనే ది ఈ మధ్య కాలంలో మరీ శృతి మించిపోయింది.అన్నదమ్ములిందరిలో ఎవరి దీ తప్పో ఒప్పో తెలియక,ఎవరికి న్యాయం చేయాలో,ఎవ్వరికి ఆస్తుల పంపకం చేయాలో తెలియక దిక్కు తోచని పరిస్థితుల్లో వారి వృద్ధ తల్లిదండ్రుల యాతన ముందు నోయ్యి వెనుక గొయ్యిలా తయారు కావడం,అనవసరంగా వారు బలిపశువు లుగా మారిపోతుండటం ఎంతైన కడు బాధాకరమైన విషయం. వీటన్నింటికి ప్రదాన కారణం దురాశ,పేరాశ పెరిగిపోవడం,మానవత్వం అనేది బొత్తిగా నశిం చిపోయి డబ్బులు,కాసులు వుంటే చాలు సమాజంలో తమదే

## పడిపోతున్న ఉమ్మడి కుటుంబ విలువలు

అధిపత్య ధోరణి అవుతుందనే పైశాచిక ధోరణితో అయినవాళ్ళను,తోబుట్టువులను కూడా ఆస్తుల విషయంలో దగా చేయడానికి కూడా వారు వెనుకంజ వేయడం లేదు అంటే ఉమ్మ డి కుటుంబాలలో వున్న నైతిక విలువలు ఎలా అడుగంటి పోయాయో, ప్రేమ, అనురాగం,అప్యాయతలు అనేవి ఎట్లా బుట్ట దాఖలాలు అయ్యాయో ఇటీవల కాలం లో మన కళ్ళ ముందు అనేక ఉదాహరణలు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట నగ్న సత్యం.ఎందుకిలా ఉమ్మడి కుటుంబాలలోని కొందరి సభ్యులలో రోజు రోజుకు డబ్బు అనే యావ ఓజూదంలా వారి మనస్సుల్లో పెనవేసుకొనిపోయి, దుర్మార్గపు దొరణులు, దుష్ట, నీచస్వభావాలు వారిలో ఇబ్బడి ముబ్బడిగా ఎలా పెరిగిపోతున్నా యో ఏమాత్రం అర్థం కానీ పరిస్థితి.మరి కొన్ని ఉమ్మడి కుటుంబాలలోని సభ్యులు అయితే బొత్తిగా మానవత్వం మరచి,రాక్షసత్వ దొరణులు అలవరచుకొని తమకు ఏ మాత్రం చెందని ఆస్తుల కోసం తమకు బాగా దగ్గరైన వారిని కూడా ఏ మాత్రం జాలి, దయ లేకుండా వారిని కూడా మట్టుబెట్టేంత దుస్సాహసానికి,అరవీర ఘోరాది ఘోరాలకు సైతం పాల్పడుతున్నారు అంటే ఈ ప్రజాస్వామ్యంలో ఎంతటి పైశాచిక దొరణులు రాజ్యమేలుతున్నాయో ఒక్కసారి తలుచుకుంటేనే మానవత్వం వున్న ప్రతి ఒక్కరి ఒళ్ళు జలదరించడం తథ్యం.ఒక విధంగా చెప్పాలంటే ఇలాంటి భయానక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు గౌరవనీయులు అయిన న్యాయస్థానం వారు ఎన్ని బలమైన చట్టాలను అమలులోకి తెస్తున్న కూడా చట్టంలోని కొన్ని బలహీనతలను, లొసుగులను ఆధారంగా చేసుకొని,కొంతమంది కాసులకు కక్కుతి పడే అద్వకేట్లను అడ్డం పెట్టుకొని నేరస్థులు ఘోరమైన నేరాలు చేసి కూడా ఎలాగోలా బొత్తిగా భ్రష్టు పట్టుపోయిన వ్యవస్థను డబ్బు అనే మాయదారి మంత్రంతో మ్యానేజ్ చేసుకొవడమే కాదు తద్వారా బెయిల్ తెచ్చుకొని దర్జాగా తిరుగుతున్నారు అంటే చట్టం అంటే వారు ఏ మాత్రం భయం భక్తులు లేకుండా,లా అండ్ అర్డర్ అంటే ఎంతమాత్రం బెరుకు,భయం లేకుండా వారు వ్యవహరిస్తున్నారు అనే మాట అక్షర సత్యం అని మనకు ఈ మధ్య కాలంలో అనేక సందర్భాలలో బోధ పడుతున్నది.

ఏదిఏమైన ఇప్పటికయినా ఉమ్మడి కుటుంబాలలోని ఆస్తులు న్యాయబద్ధంగా ఎవరికి చెందాలో వారికే చెందేటట్లు మన గౌరవనీయులు అయిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ కే పెద్దన్న వంటి సుప్రీంకోర్టువారు చట్టాలను మరింతగా కఠినతరంగా చేసి, పోలీ సు డిపార్ట్మెంట్ వారు తమ వృత్తిని అత్యంత బాధ్యతాయితంగా నిర్వర్తించి బాదితుల పక్షాన ఎలాంటి పరిస్థితుల్లో నిలిచేలా,అడ్డదిడ్డంగా,అన్యాక్రాంతంగా సొంత కుటుంబసభ్యుల ఆస్తులనే కోల్లగొట్టే నయవంచకుల లాంటి అత్యంత దుర్మార్గపు పోకడలుగల వారి ఆటలు ఎలాంటి పరిస్థితుల్లో సాగనీయకుండా చేయాల్సిన గురు తర బాధ్యత అటు న్యాయస్థానాల వారిపై,ఇటు పోలీసు డిపార్ట్మెంట్ వారి భుజ స్కందాలపై ఎంతైనా వుంది.ఏమైనా ' చట్టంతో చెలగాటం ప్రాణసంకటం ', చట్టా ల తో పరాచకాలు ఆడాలని చూస్తే శిక్షలు చాలా కఠినాది కఠినంగా ఉంటాయనే చేదు వాస్తవం ఆస్తులను ఎలాగోలా కొల్లగొట్టి నేరం చేయాలని చూసే వారికి, చట్టాన్ని తమ అబ్బా సొత్తుగా,తమ చుట్టంగా భావించి దాని ఉల్లంఘనకు, అతిక్రమణకు పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా న్యాయస్థానం గాని,దానికి సంబందించిన కేసులను వాదించే అద్వకేట్లు గాని చాలా నిష్పక్షపాతంగా, నిజా యితీగా బాధితుల తరపున కోర్టులో వాదించి గౌరవనీయులైన అయా న్యాయస్థానం యొక్క జడ్జి గారు ఒక స్ఫూర్తిదాయక, ఆదర్శమైన తీర్పు బాధితుల పక్షాన ఇచ్చేలా వారికి సత్వరమే న్యాయం జరిగేలా ఎవరి ఆస్తులు వారే అనుభవించేలా,వారి ఆస్తులు మరెవ్వరి పాలు కాకుండా చేయగలిగినప్పుడు న్యాయస్థానాల పట్ల, పోలీసు వ్యవస్థ పట్ల బాధితులకు ముఖ్యంగా సామాన్య ప్రజానీకానికి ఎనలేని గౌరవ మర్యాదలు,ఒక భరోసా ఏర్పడుతుంది అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు.'న్యాయం మరో పది కాలాలపాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లాలి! న్యాయా న్ని నమ్ముకొని కోర్టు గుమ్మాన్ని తట్టిన వారికి ఎలాంటి పరిస్థితుల్లో అన్యాయం జరుగకూడదు కాక జరుగకూడదు!జయ జయహో న్యాయ, పోలీస్ వ్యవస్థ!

# హై హై ప్రతి నాయకా

ఇప్పుడిదే ట్రెండ్.సినిమా కానివ్వండి,రాజకీయాలు కానివ్వండి..ప్రతినాయక గుణాలున్న నాయకుడిదే హవా.బాక్సాఫీసు. తగ్గేదేలా.అమెరికా కాబోయే అధ్యక్షుడు ట్రంప్ ని ఒక కేసులో ముద్దాయి(ఫెలొని) గా అక్కడి న్యాయవ్యవస్థ ఖరారు చేసింది.అయితే ఆయన చేపడుతున్న పదవి దృష్ట్యా నేరానికి ఏ రకమైన శిక్షా విధించడం లేదని,విడిచిపెట్టేస్తున్నామని తీర్పు చెప్పింది.అధ్యక్షుడికి ఉన్న ప్రత్యేక అధికారాల వల్ల మిగతా మూడు నేర సంబంధిత కేసులు కొట్టి వేయవచ్చు లేదా వాయిదా పడవచ్చు కానీ ఇలా నేరస్తుడి ముద్ర పడిన తొలి అధ్యక్షుడు ఆయనే అవుతారు. ఒకందుకు అక్కడి న్యాయవ్యవస్థ ని మెచ్చుకోవచ్చు. అధ్యక్షుడిగా ఖరారు అయినా ఆయన కేసు వాయిదాల మీద వాయిదాలు పడలేదు.ప్రక్రియ ఆగలేదు. అందులో ఎలాంటి రాయితీ దొరకలేదు.అదే ఇక్కడ అయితేనా,పదవిలో ఉన్న నిందితుల పిల్లలు కూడా ముసలి వాళ్లు అయిపోతారు. ఎటూ తేలదు.అక్కడ ట్రంప్ శిక్ష రద్దు చేసి ఉండొచ్చు కానీ నేరం చేసావని సర్వ శక్తివంతుడైన అధ్యక్షుడినే బోనులో నిలబెట్టడం బాగుంది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.,
9440836931.

# వ్యాపార ప్రయోజనాలే మీకు ముఖ్యమా?

■ ఉద్యోగుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం ఎందుకు? ■ రోజుకు 18 గంటలు పనిచేయండని వ్యాఖ్యానాలు
■ ఆదివారాలు కూడా డ్యూటీకి వెళ్లాలని సూచనలెందుకు? ■ డబ్ల్యూహెచ్ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నదేమిటి?
■ ఎవరినీ పరిగణలోకి తీసుకోకుండా మాట్లాడుతున్న వ్యాపార వేత్తలు

-మహమ్మద్ ఆరిఫ్,
7013147990

ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని, ఆదివారాలు కూడా డ్యూటీకి వెళ్లాలని ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటారు? ఎంతసేపు భార్యలను చూస్తూ ఉండగలరు? అని ప్రశ్నించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వారానికి 70 గంటలు పని చేయాలని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పనిచేయం డి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్ పాండే గతంలో లింక్డిన్లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సుబ్రహ్మ ణ్యన్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం అవుతున్నది. ఉద్యోగుల ఆరోగ్యాల గురించి పట్టించుకోకుండా కేవలం లాభాన్నే పరమావధిగా భావించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే 55 గంటల కంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

90 గంటలు పని చేయాలన్న సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని బాలీవుడ్ కథనాయిక దీపిక పదుకొణె పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను, కంపెనీ వివరణను తప్పుపట్టారు. 90 గంటలు పని చేయాలనే ఆలోచన ఏ మాత్రం ఆమోద యో గ్యం కాదని పారిశ్రామిక వేత్త హర్ష్ గోయెంకా స్పందించారు. పనిని, వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయాల్సిన అవసరముందన్నారు. ఎక్కువ గంటలు పని చేసినంత మాత్రాన ఉత్పాదకత ఏమీ పెరగదని, కుటుంబం, మానసిక ఆరోగ్యం ప్రతీ వ్యక్తికి ముఖ్యమని ఎడెల్ వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ స్పందిస్తూ.. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ విషయంలో అనుసరిస్తున్న విధా నాలను ఇతరులపైకి రుద్దొద్దని ప్రముఖులకు సూచించారు. ఎక్కువ సేపు పనిలో నిమగ్నమైతే భార్య కూడా పారిపోతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదని, ఈ విషయం అర్థమైనప్పు డు మన జీవితం సరళంగా మారుతుందన్నారు. కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాల కోసం కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎన్ని గంటలు పని చేశామనేది కాదు.. ఎంత క్వాలిటీగా పని చేశామనేది ముఖ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అభి ప్రాయ పడ్డారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీయే ముఖ్యమని, ఆదివారాలు తనను చూస్తూ ఉండడమే తన భార్యకు ఇష్టమని సీరమ్ ఇనిస్టిట్యూట్ సీఈఓ అదర్ పూనావాలా పేర్కొన్నారు. పనితోపాటు జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలని ఎక్స్ లో పోస్ట్ చేశారు. విద్యావంతులు, ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులే ఇలా మాట్లాడడం సబబు కాదని మాజీ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా పేర్కొన్నారు.

వారానికి 90 గంటలు అంటే ప్రతి రోజు 12 గంటల పాటు పని చేయాల్సిందే. ఒక్క రోజు కూడా సెలవు కూడా ఉండదు. అదే సండే లాం టి రోజుల్లో సెలవు తీసుకొని 90 గంటలు భర్తీ చేయాలంటే ఆరు రోజుల పాటు 13 గంటలు పని చేయాలి. వారానికి 70 గంటలు పని చేయా లంటే.. ఏడు రోజులపాటు సెలవు తీసుకోకుండా రోజుకు పది గంటల పాటు పని చేయాల్సి ఉంటుంది. ఆరు రోజుల్లో 70 గంటలు పనిచేస్తే రోజుకు దాదాపు 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అంటే మిగతా



10-12 గంటల్లో నిద్ర, ఇతర పనులు, ప్రయాణాలు, కుటుంబ సభ్యులతో గడపడం లాంవిటి చేసుకోవాలి. దీంతో మనిషి శరీర, మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుంది. ప్రస్తుతం మన ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో 6 రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పని చేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చ ఉన్నది.

వారానికి 70 గంటలు పని చేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నా రు. 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా అధిక బరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహం వంటి ప్రమాదం కూడా ఉంటుందని పేర్కొంటున్నారు. ఐటీ, టేబుల్ వర్క్ లాంటి ఉద్యో గాలు చేసే వారు పది గంటల గంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టలేక పోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడి స్థాయి పెరగడం, హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం వంటి ప్రభావాలు పడుతున్నట్లు తేలింది. అంతేకాకుండా అధిక పని గంటలు అమలు చేస్తే మహిళా కార్మికులపై ఇంకా తీవ్ర ఒత్తిడి పెరిగే అవకాశముంది.

# ప్రపంచ ప్రధాన దేశాలకన్నా మిన్నగా భారత రక్షణ సామర్థ్యం

■ బ్రిటీష్ వలస పాలనలో ఆర్థికంగా బాగా చితికిపోయిన దేశం మనది ■ స్వాతంత్ర్యం వచ్చేనాటికి అన్ని రంగాలలో దేశం రిక్త హస్తం ■ పెరుగుతున్న సాంకేతిక అంశాలు అందుకుంటున్న వైనం
■ లేజర్ ఆయుధాలు,డ్రోన్లు ఇతర ఆయుధాలు మనం సొంతం
■ రక్షణ రంగంలో మరింత ఎక్కువ శ్రద్ధ చూపిన బీజేపీ ప్రభుత్వం

డా.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

ఏ దేశానికైనా అత్యంత ప్రాముఖ్యత గల అంశం తన దేశ సరిహ ద్దులను శత్రు దేశాలనుండి రక్షించుకోవటం.ఆ తరవాతే ఆదేశంలోని ఇతర రంగాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. మన దేశ రక్షణ రంగం అన్ని విధాలా బలో పేతం చేయటం మన పరిపాలకుల బాధ్యత.కానీ దురదృష్టవశాత్తు మన దేశం సుమారు 200 సంవత్స రాలు బ్రిటీష్ వలస పాలనలో ఆర్థికంగా బాగా చితికిపోయింది. 1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి అన్ని రంగాలలో కూడా రిక్త హస్తాలతో నిలబడ్డాం. దానికి తోడు అధిగ జనాభాతో పాటు వ్యసాయం, పరిశ్రమలు, విద్యా, వైద్యం, రవాణా ,ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాల్సి వచ్చింది. ఎక్కువ ప్రజా ధనం ఈ మౌలిక రంగాలకే ఖర్చవుతూవచ్చింది. ఫ్రాన్స్,రష్యా,అమెరికా,ఇజ్రాయేల్ వంటి దేశాలనుండి ఆయుధాలను, విమానాను,సబ్ మెరిన్లనూ, ట్యాంకులను ఇతర అధునాతన సాంకేతిక అంశాలతో ముడిపడిన లేజర్ ఆయుధాలు,డ్రోన్లు ఇతర ఆయుధాలను కొనుగోలు చేస్తున్నాం.1962 యద్ధంలో చైనా చేతిలో ఓటమితో నాటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూను బాగా కృంగ దీసింది. అప్పటి వరకు "ఇండో-చైనా భాయిభాయి" అనేభ్రమ లోనూ, "అలీన దేశాలు యుద్ధానికి వ్యతిరేకం,శాంతి,సహకారం, సహజీవనం అనే ఆదర్శఆశయాలతో ఊహాలోకంలో ఓలలాడిన కవితా హృదయం కలిగిన సున్నిత మనస్కుడు ఒక్కసారిగా నెహ్రూ నిజ ప్రపంచంలోకి దిగి వచ్చారు" .తర్వాత క్రమంగా భారత ప్రభు త్వం రక్షణ రంగ అభివృద్ధి పై దృష్టి పెట్టింది.ఈ రంగంలో 2014 తర్వాత బీజేపీ ప్రభుత్వం మరింత ఎక్కువ శ్రద్ధ కనపర్చింది. ప్రస్తు తం ఇతర అభివృద్ధి చెందిన దేశాల సహకారం తీసుకుంటూ ఆయు ధాలు,యద్ధ విమానాలు కొనుగోలు చేస్తూనే మన డిఫన్స్ రంగం పై స్వశక్తితో ఎదగటానికి ప్రయత్నిస్తుంది.

భారత రక్షణ రంగం, ప్రపంచంలోని ప్రధాన సైనిక శక్తులతో పోలిస్తే, అనేక అంశాలలో విశేష ప్రగతి సాధించింది. ఈ వ్యాసంలో, అమెరికా, రష్యా, చైనా, యూరప్ వంటి దేశాలతో పాటు, ఆసియా ఖండంలోని ఇతర దేశాలతో భారత రక్షణ సామర్థ్యాన్ని వివిధ కోణాల్లో పరిశీలిద్దాం.

**వివిధ దేశాల రక్షణ బడ్జెట్ కేటాయింపులు:** రక్షణ బడ్జెట్ విషయంలో అమెరికా 2023లో, సుమారు $916 బిలియన్లను రక్షణ ఖర్చులకు కేటాయించింది, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బడ్జెట్ కేటాయింపుగా చెప్పుకోవాలి. చైనా సుమారు $296 బిలియన్లను, రష్యా $109 బిలియన్లను,భారత్ $83.6 బిలియన్లు,రక్షణ బడ్జెట్లో కేటాయిం చింది. ఇది ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది.

**వైమానిక దళం:**అమెరికా వైమానిక దళం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనదిగా గుర్తించబడింది, అధునాతన యుద్ధ విమానాలు ఫైటర్ జెట్స్, బాంబర్లు, స్టెల్త్ టెక్నాలజీతో సమృద్ధిగా ఉంది.అధిక సం ఖ్యలో న్యూక్లియర్ సబ్మెరైన్లు ఉన్నాయి.చైనా వైమానిక దళం వేగంగా విస్తరిస్తోంది, జే-20 స్టెల్త్ ఫైటర్ వంటి ఆధునిక యుద్ధ విమానాలను 6వ,జనరేషన్ వర్షన్ తో ప్రవేశపెట్టింది.భారత్ వైమా నిక దళం సుఖోయ్ ఎస్ .యూ. -30, ఎం.కే.ఐ, రాఫేల్ వంటి ఆధు నిక యుద్ధ విమానాలతో శక్తివంతంగా ఉంది.ఐఎన్ఎస్ విక్రాంత్, విక్రమాదిత్య వంటి ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్లు ఉన్నా, సబ్మెరైన్ సామర్థ్యంలో నూ బాంబర్లలోనూ మరింత అభివృద్ధి అవసరం అవుతుంది.అయితే, చైనా వంటి దేశాలతో పోలిస్తే, సంఖ్యా పరంగా మరియు సాంకేతికత పరంగా మరింత అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది.

**సైనిక దళం:** అమెరికా తక్కువ సైన్యం కలిగి ఉన్నా సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఆయుధాలు, సిస్టమ్స్తో సమృద్ధిగా బలంగా ఉం ది.చైనా సైన్యం (పీఎల్ ఏ) ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక దళాలలో ఒకటి, సుమారు 2 మిలియన్ల సైనికులతో ఉంది.పెద్ద యాక్టివ్ సైన్యం, అధిక సంఖ్యలో ట్యాంకులు కలిగి ఉంది.భారత్ సైన్యం సుమారు 1.4 మిలియన్ల సైనికులతో ప్రపంచంలో రెండవ అతిపెద్ద సైన్యంగా ఉంది.అయితే జనాభా పరంగా చైనాను అధిగమించిన మన దేశం నిరుద్యోగ యువతను చైనాతో సమానంగా అనుభవజ్ఞులైన యాక్టివ్ సైన్యం సమకూర్చుకోవాల్సి ఉంది.ప్రతి యువ పౌరుడికి సైనిక శిక్ష ఇవ్వాల్సి ఉంది. అలాగే ట్యాంకుల సంఖ్య పరంగా చైనాకంటే తక్కువ ఉన్నాయి.అవి కూడా పాత తరానికి సంబంధించినవి.అయితే సరిహద్దు ప్రాంతాల్లో అనుభవం, వివిధ భౌగోళిక పరిస్థితుల్లో పోరాడగల సామర్థ్యం భారత సైన్యానికి ప్రత్యేకతను ఇస్తుంది.

**నావికా దళం:** అమెరికా నావికా దళం ప్రపంచంలోనే అతిపెద్దది, అనేక ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్లు, న్యూక్లియర్ సబ్మెరైన్లు కలిగి ఉంది. చైనా నావికా దళం వేగంగా విస్తరిస్తోంది, కొత్త ఎయిర్క్రాఫ్ట్ క్యారియ ర్లు, సబ్మెరైన్లు నిర్మిస్తోంది. భారత నావికా దళం (ఐఎన్ఎస్) విక్రమా దిత్య, (ఐఎన్ఎస్) విక్రాంత్ వంటి ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్లతో, న్యూ క్లియర్ సబ్మెరైన్లు, డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లతో సమృద్ధిగా ఉంది. అయితే, చైనా వంటి దేశాలతో పోలిస్తే, నౌకల సంఖ్య మరియు సాంకేతికత పరంగా మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మన దేశానికి మూడువైపులా సముద్రమే ఉన్నది.

**ఆసియా ఖండంలో భారత స్థానం:**జపాన్ చిన్న దేశం. రక్షణ బలగాలు తక్కువ.అయినా సాంకేతికంగా అభివృద్ధి చెందింది. దక్షిణ కొరియా సైన్యం సాంకేతికంగా అభివృద్ధి చెందినది. ఉత్తర కొరియాతో సరిహద్దు సమస్యల కారణంగా ఎప్పుడూ సన్నద్ధంగా ఉ ంటుంది.మిసైల్స్లో ఆధిక్యతనుకలిగివుంది. భారతదేశం ఆసియాలో మూడవ శక్తివంతమైన దేశంగా ఉంది. జపాన్ను అధిగమించింది.

**చివరిగా:** భారత రక్షణ రంగం గత దశాబ్ది కాలంగా విశేష ప్రగతి సాధిస్తోంది. అయితే, అమెరికా, చైనా వంటి దేశాలతో పోలిస్తే, రక్షణ బడ్జెట్ లోనూ, సాంకేతికతలోనూ, ఆధునికీకరణలో లోనూ మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. ఆసియా ఖండంలో, భారతదేశం తన స్థానం మెరుగుపరుచుకుంటూ, ప్రాంతీయ శక్తిగా ఎదుగుతోంది. భవిష్యత్తులో, సాంకేతిక అభివృద్ధి, స్వదేశీ తయారీ, అంతర్జాతీయ సహకారం ద్వారా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సివుంది.

మన డిఫెన్స్ రంగంలో మాజీ కంమాండర్లు,డిఆర్డీఏ సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ఇజ్రాయేల్ ను అనుసరించాలని



సూచిస్తున్నారు.ముఖ్యంగా

ఇజ్రాయెల్ భౌగోళికంగా అతి చిన్న దేశం.అయినా రక్షణ,సాంకేతిక రంగంలో అగ్ర రాజ్యాలకు సమధీటుగా ఉంది. అది తన జీడీపీలో 4.5 శాతం రక్షణ రంగానికి కేటాయించటం విశేషం. సాంకేతిక అభివృద్ధి గణనీయంగా ఉంది.మనం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్స్, డిజిటల్ వార్ఫేర్, నౌకాశక్తి అభివృద్ధి విషయంలో ఇజ్రాయేల్ ను మన దేశం కూడా అనుసరించాలి.ముఖ్యంగా వాయు సేనలో ఇజ్రాయిల్ ఎఫ్-16, ఎఫ్-15 , ఎఫ్-351 (ఏడీఐఆర్) వేరియం ట్లు తో వైమానిక దాడుల్లో అగ్రశ్రేణిలో ఉంది. అవి శత్రు దేశ రాడార్లకు అందని వేగం. వాటిని మనం కూడా సమకూర్చుకో వాల్సి ఉంది. చైనా 6వ,తరం ఫైటర్ జెట్సున్ మొన్ననే ప్రదర్శనకు పెట్టింది. చైనా సైనిక రహస్యాలు ఏ మాత్రం బయటకు రావు. మన ఫ్రాన్స్ తయారు చేసిన రాఫెల్-3వ, తరం,కొన్ని5వ-తరం జెట్స్ నే అనుసరిస్తున్నాం.మన నౌకా దళంలో డోల్ఫిన్ క్లాస్ సబ్మెరైన్లు ఇవి జర్మనీ లో తయారైనవి, ఇవి అణ్వాయుధ సామర్థ్యం కలవి. వీటిని సమకూర్చుకోవాలి.సార 6 కార్వెట్లు ఇవి శత్రు రాడార్లను తప్పిం చేందుకు ఉపకరించేవి. ఈ యుద్ధనౌకలు మూడు వైపులా విస్తరించి ఉన్న మన సముద్ర తీరాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.లాంగ్ రేంజ్ బ్యాలెస్టిక్ మిసైల్రేంజ్ సంఖ్యను సైతం పెంచాల్సి ఉంది.

చివరిగా ఇజ్రాయేల్ మన మిత్ర దేశం కనుక దాని సహకారం తీసుకొని అవి ఉపయోగిస్తున్న ఐరన్ డోమ్ వ్యవస్థను మనం మన దేశం నాలుగు వైపులా స్థాపించాలి. ముఖ్యంగా ఇవి శత్రు దేశ రాకెట్లను, చిన్న శ్రేణి మిసైళ్లను ఆటో మ్యాటిక్ గా గుర్తించి వాటం తట అవే యాంటీ మిసైళ్ళతో యుద్ధంలో నేలకూల్చగల సాంకేతికత వీటికి ఉంది.అలాగే డేవిడ్ స్లింగ్, ఏరో మిసైల్ సిస్టమ్: దీర్ఘశ్రేణి మిసైళ్లను ప్రతిఘటించగల సామర్థ్యం వీటికి ఉంది.జెరికో బాలిస్టిక్ మిసైళ్లు ఇవి అణ్వాయుధాలను తరలించగల సాంకేతికత కలిగి ఉ న్నాయి. కనుక మన దేశ రక్షణకు వీటి అవసరం చాలా ఉంది. మన దేశం ఎంత శాంతి కాముక దేశం అయినా ఈ గ్లోబల్ వార్ ఫేర్ లో... స్వదేశ రక్షణ విషయంలో రాజీ పడలేము.ఒక వైపు అన్ని దేశాలతోనూ,వివిద కూటములతోనూ స్నేహంగా దౌత్యం నెరపు తూనే శతృదుర్భేధ్యంగా ఉండాల్సిన అవసరం ఉంది.మన దేశ ఆర్థిక పరిస్థితి రక్షణ రంగ అభివృద్ధికి ఎక్కువ నిధులు సమకూర్చలేని పరిస్థి తిలో ఉంది. అయినా భారత ప్రజలు అర్థం చేసుకొని త్యాగాలకు సిద్ధపడి కేంద్ర ప్రభుత్వానికి సహకరించక తప్పదు. ఇటీవల రష్యా-ఉక్రెయిన్ వార్, ఇజ్రాయేల్ గాజా,పాలస్తీనా ,ఇరాన్,సిరియా,లిబియా యుద్ధాలను చూస్తున్నాం. అమెరికాకు నూతన అధ్యక్షుడు ట్రంప్ యుద్ధాలకు స్వస్తి పలుకుతాం అంటూనే, పరోక్షంగా యూరప్ తో సహ ప్రపంచ దేశాలకు యుద్ధానికి సిద్ధమని కాలు దువ్వుతున్నాడు. పలు దేశాలను తన వ్యంగ మాటలతో కించపరుస్తూ రెచ్చకొడు తు న్నాడు. మన చుట్టూ ఉన్న పరిణామాలు మూడో ప్రపంచ యద్ధానికి

# స్టార్టప్లతో యువత తమ సత్తా చాటుకోవాలి !

అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో 3వ అతి పెద్ద 'స్టార్టప్ల హబ్(అంకుర కేంద్రం)'గా యువభారతం అవతరించడం హర్షదాయ కం. ఒక సరి కొత్త ఆలోచనతో మొదలు పెట్టే వినూత్న వ్యాపార ప్రారంభ దశను స్టార్టప్ అని పిలుస్తారు. స్టార్టప్ అనే పదానికి అంకురార్పణ, ఉపారంభం, నాంది, శ్రీకారం, సమారంభం అనే అర్థాలు ఉన్నాయి. సాధారణంగా ప్రారంభ దశలో ఉన్న వాణిజ్య సంస్థలను స్టార్టప్లు లేదా అంకుర సంస్థలుగా పిలుస్తాం. స్టార్టప్లను ప్రారంభించడం అంత సులభమేమీ కాదు. మన వినూత్న ఆలోచన లు కార్యరూపం దాల్చడానికి కంపెనీ స్థాపన, నిధుల సేకరణ, మౌళిక వనరులు/వసతుల కల్పన, మానవ వనరులు, సరైన శ్రమ అవసరం అవుతాయి. 2023 నాటికే కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన 1,15,000 స్టార్టప్లు దేశవ్యాప్తంగా టెక్నాలజీ, వ్యవసా యం, విద్య, ఆరోగ్య సంరక్షణ లాంటి రంగాల్లో ప్రారంభం కావ డంతో రానున్న రోజుల్లో యువభారత స్టార్టప్ల ఎకోసిస్టమ్ మరింత పుంజుకోనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఆత్మ నిర్భర భారత్" నిర్మాణానికి వెన్నెముక వలె అన్ని రంగాల్లో స్టార్టప్లు ప్రారంభం కావాలని 2022లో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావించి ప్రారంభించిన 'జాతీయ స్టార్టప్ దినో




త్సవం' ప్రతి ఏట 16 జనవరి రోజున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. స్టార్టప్ల స్థాపనలు పుంజుకున్నపుడు దేశ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ ఉపాధుల కల్పన, అంకుర సంస్థల ప్రగతి, స్వయం సమృద్ధ భారతం, ఆత్మనిర్భర భారత్, 2047 నాటికి వికసిత్ భారత్ కలల సాకారం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చొరవ తీసుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి.

దేశాభివృద్ధిలో స్టార్టప్ల అమూల్య పాత్రను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2016లోనే " స్టార్టప్ ఇండియా స్కీమ్"ను తీసుకు రావడం జరిగింది. ఈ పథకం ద్వారా స్టార్టప్లకు సులభ రిజిస్ట్రేషన్ల వ్యవస్థ, పన్నుల్లో రాయితీలు, ఆర్థిక చేయూత, సులభ వ్యాపార విధా నాలు, ఇన్నొవేషన్కు ఊతం ఇవ్వడం, పాలసీలను రూపొందించడం, పరిశ్రమలు-అకడమియా అనుసంధానాలు, ఇంక్యుబేషన్ మెంటర్షిప్ లాంటి పలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. నేడు భారత్లో ఉ న్న 1.15 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్లతో 100 యూనికార్న్స్, వివిధ రంగాలకు విస్తరణలు, మార్గ్ ప్లాట్ఫామ్, క్రెడిట్ గ్యారంటీ స్కీమ్, ఫండ్ ఆఫ్ ఫండ్స్ లాంటి ప్రోత్సాహక పథకాలు తీసుకురావడం సంతోషదాయకం. నేటి జాతీయ స్టార్టప్ దినోత్సవ వేదికగా పరిశోధనలకు ప్రేరణ, గ్రామీణాభివృద్ధి దిశగా స్టార్టప్ల స్థాపనలు, అంతర్జాతీయ సహ కారం, టెక్నాలజీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలకు అనువైన వాతావరణ కల్పన, డిజిటల్ రంగంలో సానుకూల మార్పులు లాంటి అత్యవసర సౌకర్యాలు సత్వరమే అందుబాటులోకి తేవాలని కోరుకుందాం. యువ భారత్ అంటే స్టార్ట్ అప్ల పర్యాయపదంగా నిలవాలని ఆశిద్దాం. ప్రతి ఒక్క స్టార్టప్, వినూ త్న ఆలోచన ప్రగతికి వేసిన మరో ముందడుగు అని భారత యువత నమ్మాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ఇందిరా భవన్.. కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం ప్రారంభం

న్యూఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం వేడుకగా జరిగింది. బుధవారం రోజున (జనవరి 15) కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. పార్టీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్త ప్రధాన కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేసి వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించారు. భవనం ప్రవేశద్వారం వద్ద రిబ్బన్ను కత్తిరించారు. కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయానికి ఇందిరా భవన్ అని పేరు పెట్టారు. కోట్ల రోడ్డులోని 9ఏ వద్ద ఉన్న ఈ కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి.. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంతడ్డి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో సహా పలువురు నేతలు హాజరయ్యారు.139 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో.. ఢిల్లీలోని కోట్ల రోడ్డులోని 9ఏ వద్ద ఈ కొత్త కార్యాలయం నిర్మాణం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ ప్రకటన ప్రకారం.. ప్రధాన కార్యాలయానికి మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పేరు పెట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ తన ప్రముఖుల దార్శనికతను నిలబెట్టాలనే నిరంతర లక్ష్యాన్ని సూచిస్తుంది. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి ప్రముఖుల నాయకత్వంలో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన పార్టీగా.. ఆధునిక, ప్రజాస్వామ్య భారతదేశాన్ని నిర్మించడానికి కాంగ్రెస్ తన అంకితభావంలో స్థిరంగా ఉంది అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.కాంగ్రెస్ పార్టీ, పార్టీ నాయకుల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి.. ఇందిరా భవన్ నిర్మాణం జరిగింది. పరిపాలనా, సంస్థాగత, వ్యూహాత్మక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఆధునిక సౌకర్యాలను కలిగి ఉంది. కాంగ్రెస్ (ఐ) ఏర్పడిన తర్వాత 1978 నుంచి ప్రస్తుతం ఉన్న 24, అక్బర్ రోడ్లో పార్టీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అది దాదావు 47 ఏళ్లుగా ఏఐసీసీ కేంద్ర కార్యాలయంగా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అక్బర్ రోడ్లోని బంగ్లాను ఖాళీ చేయదని కూడా కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.



# నౌకాదళ అమ్ములపొదిలోకి 3 అస్త్రాలు






● 21వ శతాబ్దపు వైపు భారత నావికాదళం అడుగులు ● ప్రపంచంలో ప్రధాన సముద్ర శక్తిగా భారతదేశం ఎదుగుతోంది ● విశ్వానికి విశ్వసనీయమైన భాగస్వామిగా మనది ప్రత్యేక స్థానం ● హిందూ మహాసముద్ర ప్రాంతంలో మరింత పటిష్ఠంగా మనదేశం ● భూమి, నీరు, గాలి, లోతైన సముద్రం అనంతమైన అంతరిక్షం ఎక్కడైనా రెడీ ● ప్రతిచోటా దేశ ప్రయోజనాలను కాపాడుతూ ముందుకు సాగటమే లక్ష్యం ● జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : భారత నౌకాదళ అమ్ముల పొదిలోకి తాజాగా మరో 3 అస్త్రలు చేరాయి. ముంబయిలోని నేవల్ డాక్ యార్డులో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. అధునాతన యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ నీలగిరి , ఐఎన్ఎస్ సూరత్ , ఐఎన్ఎస్ వాఘ్షీర్లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. వీటి రాకతో నౌకాదళ బలం మరింత పటిష్టం కానుంది. ఒకేసారి 3 యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలోనే తొలిసారి. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోన్న భారత్కు ఇది పెద్ద ముందడుగే అని చెప్పాలి.

'నౌకాదళానికి నూతన బలం'

దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివని.. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్కచేయరని ప్రధాని మోదీ అన్నారు. 'నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా 2 యుద్ధ నౌకలు, ఓ జలాంతర్గామిని ఒకేసారి ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది. సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, 7 జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్ర తీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి.' అని మోదీ పిలువునిచ్చారు.




ఐఎన్ఎస్ సూరత్

ఐఎన్ఎస్ సూరత్ పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తోన్న నాలుగో యుద్ధ నౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునికి డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇది ఒకటి. ఇందులో స్వదేశీ వాటా శాతం 75 శాతం. ఈ యుద్ధ నౌకలో నెట్ వర్క్ సెంట్రిక్ సామర్థ్యం సహా అధునాతన ఆయుధ – సెన్సార్ వ్యవస్థలు ఉన్నాయి.

ఐఎన్ఎస్ నీలగిరి

ఐఎన్ఎస్ నీలగిరి పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. అధునాతన టెక్నాలజీతో దీన్ని రూపొందించగా.. ఇది తర్వాతి తరం స్వదేశీ యుద్ధ నౌకలను సూచిస్తోంది.

ఐఎన్ఎస్ వాఘ్షీర్

ఐఎన్ఎస్ వాఘ్షీర్ పీ75 కింద రూపొందిస్తున్న ఆరో చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.



## స్వాతంత్ర్యంపై భాగవత్ వ్యాఖ్యలు..

# దేశద్రోహమే

● రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

● ప్రతి భారతీయుడినీ అవమానించారని ఆగ్రహం



ఢిల్లీ: అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు.ఢిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్పై ధ్వజమెత్తారు. దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి అని రాహుల్ అన్నారు.

కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలున్నాయి అని రాహుల్ ఆరోపించారు.

అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని పేర్కొన్నారు.

# ఎమర్జెన్సీ తెచ్చిన తంటా..

### దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టు



సియోల్: అనూహ్యంగా ఎమర్జెన్సీ ప్రకటించి పెను చిక్కులు తెచ్చుకున్నారు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. ఇప్పటికే ఆయన అభిశంసనకు గురైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మార్షల్ లా విధించి చట్టాన్ని ఉల్లంఘించినందుకు గానూ యోల్ను అదువులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

బుధవారం తెల్లవారుజామున వందలమంది దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసానికి చేరుకున్నారు. తొలుత అధ్యక్ష భద్రతా దళాలు వీరిని అడ్డుకున్నాయి. కొంతసేపు ప్రతిష్టంభన నెలకొన్న తర్వాత దర్యాప్తు అధికారులు అధ్యక్ష నివాసం లోపలికి వెళ్లి యూన్ సుక్ యోల్ను అదువులోకి తీసుకున్నారు. అనంతరం భారీ భద్రత నడుమ ఆయనను అక్కడినుంచి తరలించారు. గతంలో యోల్ను అరెస్టు చేసేందుకు ఓసారి ప్రయత్నించగా.. పెద్దఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఆ పరిణామాలను దృష్టిలోఉంచుకొని నేడు భద్రతను కట్టుదిట్టం చేశారు.

ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. గతేడాది డిసెంబరులో దక్షిణ కొరియా అధ్యక్షుడు ఎమర్జెన్సీ మార్షల్ లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో మార్షల్ లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు.

మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్(జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన అభిశంసనకు గురై అధ్యక్ష అధికారాలను కోల్పోయారు. మరోవైపు అత్యవసర పరిస్థితి విధించిన నేపథ్యంలో దానిపై విచారించేందుకు దర్యాప్తు అధికారులు పలుమార్లు సమన్లు జారీ చేశారు. వాటికి ఆయన స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించగా.. అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనను అదువులోకి తీసుకున్నారు.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి టెక్ దిగ్గజాలు

● టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ● అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్, మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ హాజరు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్మస్క్ , మార్క్ జుకర్బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్కు, ట్రంప్నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్బర్గ్కు, ట్రంప్నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి



భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# డొనాల్డ్ ట్రంప్‌కు కోకా కోలా సర్‌ప్రైజ్ గిఫ్ట్..!

వాషింగ్టన్ : అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శీతలపానీయం కోకా కోలా ప్రియుడు. ఆయన రోజుకు 12 డైట్ కోక్లను అలవోకగా తాగేసేవారట. ఈవిషయాన్ని గతంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొంది. రెండోసారి ఆయన అమెరికా పగ్గాలను స్వీకరించనున్న వేళ కోకా కోలా ఓ సర్ప్రైజ్ గిఫ్ట్ను ఇచ్చింది. ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఓ డైట్ కోక్ బాటిల్ను డిజైన్ చేసింది. ఆ కంపెనీ ఛైర్మన్, సీఈవో జేమ్స్ క్విన్సీ స్వయంగా దానిని తీసుకెళ్లి ట్రంప్నకు అందజేశారు. ఈవిషయాన్ని ట్రంప్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ మార్గో మార్టిన్ ఎక్స్లో షేర్ చేశారు.

ఈ బాటిల్ గ్రే, బ్లూ, రెడ్ లేబుల్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జే ట్రంప్ ప్రమాణస్వీకారం అని రాసి ఉంది. 20 జనవరి 2025 అని తేదీ వేసి ఉంది. దీనిని ట్రంప్ గౌరవార్థం ఎరువు రంగు బాక్స్లో పెట్టి ఇచ్చారు. దీంతోపాటు కోకా కోలా కంపెనీ 55 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాల్లో భాగమైందని, అమెరికాలో 8,60,000 ఉద్యోగాలను కల్పించిందన్న



సమాచారం ఉన్న కార్డు ఉంది. అధ్యక్ష ప్రమాణస్వీకార గౌరవార్థం ప్రత్యేకమైన బాటిల్ విడుదల చేసే దశాబ్దాల నాటి మా సంప్రదాయం కొనసాగుతోంది అని పేర్కొన్నారు. గతంలో బరాక్ ఒబామా ప్రమాణస్వీకారం సందర్భంగా కూడా ప్రత్యేకమైన సీసాలను సిద్ధం చేసింది. ఆ తర్వాత అవి ఈబేలో ఒక్కోటి అత్యధికంగా 50 డాలర్ల వరకు ధర పలికింది.

డొనాల్డ్ ట్రంప్నకు డైట్ కోక్ తాగే అలవాటు చాలాకాలం నుంచి ఉంది. తాను అధ్యక్షుడిగా 2016లో బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్వేతసౌధంలో ప్రత్యేక బటన్ ఏర్పాటుచేశారు. ఆయనకు అవసరమైనప్పుడు దానిని నొక్కితే డైట్ కోక్ తెచ్చి ఇచ్చేవారు. నేను దానిని నొక్కిన ప్రతిసారీ అందరూ కొంచెం భయపడతారు అని జోక్ చేశారు. వాస్తవానికి ట్రంప్ మంచినీళ్లు తాగడం ఎప్పుడూ చూడలేదని యూఎఫ్సీ సీఈవో డానా వైట్ ఓ సందర్భంలో వెల్లడించారు. ఇటీవల కాలంలో ట్రంప్ రెగ్యులర్ కోక్ కూడా తాగుతున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు

# ఘనంగా మహాకుంభమేళా

● 3.50 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ● పవిత్ర సంగమంలో స్నానమాచరించిన సాధువులు, అఘోరాలు, భక్తులు ● ఉత్తరప్రదేశ్ పోలీసులు భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



లక్నోః ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో ప్రారంభమైన మహా కుంభమేళా 2025కు భారీగా భక్తులు తరలివస్తున్నారు. తొలి రోజైన సంక్రాంతి నాడు మంగళవారం 3.50 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. సాధువులు, అఖారాలు, భక్తులు పవిత్ర సంగమం వద్ద పుణ్య స్నానాలు చేశారు. పుణ్య స్నానాల్లో అధికారికంగా స్నానం చేసే వారి సంఖ్యను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముందుగా ప్రకటించారు. అయితే, సాయంత్రం వరకు సంగం ఒడ్డుకు భక్తుల ప్రవాహం చేరుకోవడం కనిపించింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

పుణ్య స్నానాలు విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముందుగా సాధువులు, అఖారాలతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వాసం, సమానత్వం, ఐక్యత గొప్ప సంగమంలో పవిత్ర 'మకర సంక్రాంతి' శుభ సందర్భంగా పవిత్ర సంగమంలో విశ్వాసంతో స్నానం చేసిన అన్ని గౌరవనీయులైన సాధువులు, కల్పవాసిలు, భక్తులకు శుభాకాంక్షలు' అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

కిక్కిరిసిన రైల్వేస్టేషన్లు

రైల్వే స్టేషన్, బస్టాండ్కు వెళ్లే రోడ్లపై భారీ జనసమూహం కనిపించింది. ప్రయాగ్రాజ్ రైల్వే స్టేషన్లో అడుగు పెట్టడానికి స్థలం లేదు. జనాన్ని హాలులోనే ఆపేశారు. రైళ్ల ప్రకారం వీరిని ప్లాట్ఫారమ్కి పంపుతున్నారు. ఈ ఉదయం నుంచి ఇప్పటివరకు 55 మహా కుంభ్ ప్రత్యేక రైళ్లను పంపించామని రైల్వే పీఆర్వో అమిత్ సింగ్ తెలిపారు. సోమవారం రాత్రి నుంచి ఇప్పటివరకు నలుగురు గుండెపోటుకు గురయ్యారు. వీరిలో ముగ్గురు స్వరూప్ రాణి నెహ్రూలో, ఒకరు మేళా సెంట్రల్ హాస్పిటల్లో చేరారు. నైట్ షెల్టర్లు, హోటళ్లు నిండిపోయాయి. ప్రజలు రోడ్లపై గుమిగూడారు. రోడ్లపై తమ శిబిరాలను ఏర్పాటు చేసుకున్నారు.

తరలివచ్చిన సాధువులు

పౌష పూర్ణిమ మొదటి స్నాన దినమైన సోమవారం, 1.65 కోట్ల మంది సంగమంలో స్నానమాచరించారు. మంగళవారం 3.5 కోట్ల.. 2 రోజుల్లో మొత్తం 5.15 కోట్ల మంది సంగంలో స్నానం చేశారు. సాధువులు హర్ హర్ మహాదేవ్ అని జపిస్తూ ఘాట్ వద్దకు చేరుకున్నారు. ఉదయం 6 గంటలకు పుణ్యస్నానాలు చూడటం ఒక అద్భుతమైన దృశ్యం. కత్తి, త్రిశూలం, డమరుకం చేతుల్లో పట్టుకుని, సాధువులు హర్ హర్ మహాదేవ్ అని జపిస్తూ ఘాట్లకు చేరుకున్నారు. మహా కుంభమేళాలో మొదటిసారిగా షాహి స్నాన్కు బదులుగా అమృత్ స్నాన్ అనే పదాన్ని ఉపయోగించారు. అఖారారు పేరు మార్చాలని ప్రతిపాదించారు.

ఆకాశం నుంచి పూల వర్షం

మకర సంక్రాంతి సందర్భంగా మొదటి అమృత స్నానం పండుగ సందర్భంగా ఆకాశం నుంచి పూల వర్షం కురుస్తూనే ఉంది. మహా కుంభమేళాలో పాల్గొనడానికి వచ్చిన ప్రజలు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రశంసించారు. యోగి ప్రభుత్వం తరఫున మొదటి అమృత్ స్నానం సందర్భంగా వచ్చిన భక్తులు, సాధువులపై హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా తీర్థయాత్ర నగరమైన ప్రయాగ్రాజ్లో మొదటి అమృత స్నానం జరిగిందని సీఎం యోగి అన్నారు.

డ్రోన్ల కలకలం

కుంభమేళాలో ఉత్తరప్రదేశ్ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. వైమానిక నిఘా ద్వారా భద్రతను కల్పిస్తున్నారు. డ్రోన్ల సహాయంతో మహా కుంభమేళాలో భద్రతాపరంగా కొత్త యుగం ప్రారంభమైందని అక్కడి ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, కుంభమేళాలోకి 9 అక్రమ డ్రోన్లు ప్రవేశించగా పోలీసులు ధ్వంసం చేశారు.

### మహాకుంభమేళా వెళ్లిన

# బస్సులో అగ్నిప్రమాదం..

### తెలంగాణ వాసి మృతి




ఉత్తరప్రదేశ్లోని బృందావన్ క్షేత్రంలో తెలంగాణ యాత్రికులు పెనుప్రమాదం నుండి తృటిలో బయటపడ్డారు. అదిలాబాద్ జిల్లా భైంసాకు చెందిన 50 మంది యాత్రికులు తీర్థయాత్ర నిమిత్తం వెళ్లగా, అకస్మాత్తుగా వారి ప్రయాణ బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనలో ఒకరు సజీవ దహనం కాగా, మిగతా 49 మంది సురక్షితంగా బయటపడ్డారు. బృందావన్ అధికారులు సహాయక చర్యలు చేపట్టి, వారికి తగిన సాయం అందించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లా కుభీర్ మండలం పల్సీ గ్రామానికి చెందినవారని గుర్తించారు.

ఈ విషాద వార్త తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ముదోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తక్షణమే స్పందించారు. బాధితులను స్వస్థలాలకు తరలించేందుకు స్థానిక అధికారులతో చర్చించారు. యూపీకి చెందిన బృందావన్ అధికారులు సానుకూలంగా స్పందించి వాహనాల సదుపాయం కల్పించారు. అయితే ఈ ప్రమాదంలో బస్సు మొత్తం, యాత్రికుల సామాన్లు, నగదు, వస్త్రాలు అన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రస్తుతం యూపీ పోలీసులు, ఆర్ఎస్ఎస్ సంరక్షణలో ఉన్న యాత్రికులకు తినుబండారాలు, నీరు వంటి అవసరాలను తీర్చారు. వారికి ఆర్థిక సాయం అందించి, తిరిగి స్వస్థలాలకు పంపేందుకు మరో బస్సును ఏర్పాటు చేశారు.

వివరాల్లోకి వెళితే.. డిసెంబర్ 1న ముదోల్ నుంచి మహా కుంభమేళాకు బయలుదేరిన బస్సు మంగళవారం సాయంత్రం మథురా హైవేపై ఆగి ఉండగా ఈ అగ్ని ప్రమాదం జరిగింది. యాత్రికుల కథనం ప్రకారం, కుభీర్ మండలం పల్సీ గ్రామానికి చెందిన సిలెం దురుపతి (63) అనారోగ్యంతో బస్సులోనే ఉండిపోయారు. మిగతా యాత్రికులు సమీపంలోని తీర్థ స్థల దర్శనానికి వెళ్లగా, ఈ లోగా బస్సు మంటల్లో కాలి పోయింది.

ఒక యాత్రికుడి వివరాల ప్రకారం, దురుపతి బస్సులో ధూమపానం చేస్తుండగా, ప్రమాదం సంభవించి ఉంటుందని భావిస్తున్నారు. దీంతో బస్సుతో పాటు ఆ వ్యక్తి సజీవదహనం కాగా, బస్సులోని దుస్తులు, నగదు, ఇతర సామాగ్రి పూర్తిగా నాశనమయ్యాయి. యాత్రికులు ఈ ఘటనను చూసి షాక్కి గురయ్యారు. బృందావన్ అధికారులు యాత్రికుల కోసం అత్యవసర ఏర్పాట్లు చేసి, వారిని క్షేమంగా స్వస్థలాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

## ఏపీలో మందుబాబులకు గుడ్‌న్యూస్.. మద్యం ధరలు తగ్గింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సంక్రాంతి పండగ వేళ.. మందుబాబులకు మద్యం కంపెనీలు భారీ శుభవార్త చెప్పాయి. ఏపీలో ప్రస్తుతం 16 కంపెనీలకు చెందిన మద్యం ఉత్పత్తులు అందుబాటులో ఉండగా.. వీటిలో 10 బ్రాండ్ల ధరలు ఇప్పటికే తగ్గించారు. మరో 6 కంపెనీలు కూడా తాజాగా ధరలు తగ్గించాయి. మరోవైపు.. మద్యం ధరలను తగ్గించి.. విక్రయాలను మరింత పెంచుకోవాలని మద్యం కంపెనీలు భావిస్తున్నాయి. ఇక ప్రముఖ కంపెనీలు తమ బ్రాండ్ మద్యం ధరలను తగ్గించటంతో ఇతర కంపెనీలపైనా ఒత్తిడి పెరిగింది. దీంతో ఆ కంపెనీలు కూడా ధరల తగ్గింపుకు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి. మరోవైపు.. మార్కెట్‌లో ధరలు తగ్గించిన కంపెనీల బ్రాండ్ల మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. అదే సమయంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరిపినా.. బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే కూటమి ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు చేసింది. ఫలితంగా మద్యం విక్రయాలపై అధికారుల నిఘా పెరిగింది. లిక్కర్ బ్రాండ్లలో క్వార్టర్‌పై రూ.20 నుంచి రూ.80 వరకు ధరలు తగ్గుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మాన్షన్ హౌస్ కంపెనీ.. ఒక్కో క్వార్టర్‌పై రూ.30 తగ్గించింది. అరిస్ట్రోకాట్ ప్రీమియం సుపీరియర్ విస్కీ ధర ఏకంగా రూ.50 తగ్గింది. కింగ్‌ఫిషర్ బీరు రూ.10 తగ్గింది.



### సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్
## మంత్రివర్గ విస్తరణపై చర్చించే అవకాశం?

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ నేతలు కూడా దిల్లీ వెళ్లారు. బుధవారం ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం అనంతరం సీఎం, పీసీసీ అధ్యక్షుడు ఏఐసీసీ నేతలను కలిసే అవకాశముంది. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించే అవకాశం ఉన్నట్టు పార్టీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బృందం 16న దిల్లీ నుంచి సింగపూర్ వెళ్తారు.

### తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో
# బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూ ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)–1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్– (కేడబ్ల్యూడీటీ–) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)–2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ–తదుపరి విధివిధానాలపై (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ



నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

# నేను ఏ శాఖ చేపట్టినా చిత్తశుద్ధితో పనిచేస్తా

- మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం
- బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శలను తిప్పి కొట్టిన
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు నేపథ్యంలో తనపై బీజేపీ ఎంపీ దర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాస్తా ఘాటుగా స్పందించారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్రం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్పందించారు. ఆ క్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా తనపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి తుమ్మల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాకుండా.. ఒక రైతుగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా.. పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేశానని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. ఆక్షేపణీయంగా ఉన్నాయంటూ ఎంపీ దర్మపురి అరవింద్‌కు తెలియజేశారు. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని తాను ఊహించలేదని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కానివని స్పష్టం చేశారు. 1983 నుంచి నేటి వరకు తన రాజకీయ జీవితం తెరచిన పుస్తకమన్నారు. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద తాను మోకరిల్లింది లేదు. ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నదని తెలిపారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా అని స్పష్టం చేశారు.

ఆ నాడు నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుంచి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్‌లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప తనకు మరో ఎజెండా అయితే లేదన్నారు..చంద్రబాబు నాయుడు కావచ్చు చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కావచ్చు రాజకీయంగా, సిద్ధాంత పరంగా తనతో విభేదించవచ్చు కానీ.. ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల తన కమిట్‌మెంట్‌ను ప్రశ్నించ లేదని వివరించారు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే తన అభిమతంగా పని చేశానని చెప్పారు. తనను పార్టీలో చేర్చుకోండి, టికెట్ ఇవ్వండి, పదవి ఇవ్వండంటూ ఈ 40 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఏనాడు, ఎవరిని అడిగింది లేదని తెలిపారు. తన వల్ల సమాజానికి మంచి జరుగుతుంది, తన పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని విశ్వసించి ఆయా పార్టీల నేతలను తనను కోరుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆదరించారు తప్ప... తాను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదని స్పష్టం చేశారు. ఈ తన రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ..



ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో తన గుర్తులు కనిపిస్తాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో తన పాత్ర, తన శ్రమ ఉంటుందని తెలిపారు.

మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవేనని ఈ లేఖలో గుర్తు చేశారు. ఆ సమయంలో మీ నాన్నగారు ఉన్నారు కానీ.. మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా తనకు తెలియదన్నారు. స్వర్గీయ పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో తన పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిదంటూ ఎంపీ దర్మపూరి అరవింద్‌కు హితవు పలికారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలోనున్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా.. వాటి మంజూరులో, నిర్మాణంలో తన ప్రయత్నంతోపాటు ప్రమేయం సైతం ఉందని స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీతో మోగాస్టార్ చిరంజీవి
## బాండింగ్‌పై ఊహాగానాలు ?

- ఇది మామూలే అంటున్న సినీ ప్రముఖులు
- ఏమీ ఎటునుంచి ఎటువైపుకు వెళుతుందోనంటున్న రాజకీయ విశ్లేషకులు
- అదే జరిగితే రాజకీయ సమీకరణలు మారిపోతాయని చిరంజీవి, పవన్ అభిమానుల అభిప్రాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రధాని మోదీతో మోగాస్టార్ చిరంజీవి బాండింగ్ పై ఊహాగానాలు ప్రారంభం అయ్యాయి. సంక్రాంతి సందర్భంగా ప్రధాని మోదీ, మెగాస్టార్ చిరంజీవి ఒకే వేదికపై కనిపించి కనువిందు చేయడమే ఇందుకు ప్రధాన కారణం. ఢిల్లీలో కేంద్ర మంత్రి కేషన్ రెడ్డి ఇంట్లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ హాజరయ్యారు. ఇదే కార్యక్రమానికి అతిథిగా మెగాస్టార్ చిరంజీవి వెళ్లారు. ఈ ఇద్దరితో పాటు రాజకీయ, సినీ, క్రీడా రంగాలకు చెందిన ఎందరో ప్రముఖులు కిషన్ రెడ్డి ఇంట్లో సందడి చేసినా, ప్రధాని మోదీ, చిరంజీవి భేటీ కావడం, పరస్పరం పలకరించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని, చిరంజీవి కలిసి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తెలుగు ప్రజల పెద్ద పండగ సంక్రాంతి. ఈ సారి కూడా దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే ఎన్నడూ లేనట్లు ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేకంగా సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతోపాటు స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, సినీ, క్రీడా ప్రముఖులు లు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి మెగా స్టార్ చిరంజీవితోపాటు టెన్నిస్ స్టార్ సింధు, తేజ సజ్జా, ప్రముఖ గాయని సునీత తదితరులు హాజరయ్యారు. వేడుకలకు వచ్చిన వారందరినీ ప్రధాని ప్రత్యేకంగా పలకరించారు. ఇక మెగాస్టార్ చిరంజీవిని చూడగానే ఆలింగనం చేసుకున్నారు. గతంలో ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంలోనూ మెగాస్టార్ చిరంజీవికి ప్రధాని విపరీతమైన ప్రాధాన్యమిచ్చారు. వేదికపై చిరంజీవి, ఆయన సోదరుడు, ఇప్పటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో కలిసి ప్రజలకు అభినందనలు తెలిపారు. ఆ సోదరులివురి పట్ల బాహటంగానే పత్యేక శ్రద్ధను కనపరిచారు. ఇప్పుడు కూడా సంక్రాంతి వేడుకలు ప్రారంభ సమయంలో తనతోపాటు చిరంజీవికి ఆ కార్యక్రమాలో భాగస్వామ్యం కల్పించారు. తన పక్కనే ఉన్న సీటుపై కూర్చోపెట్టుకుని వేడుకలు తిలకించారు. ఏపీలో కూటమి ఏర్పాటుకు, జనసేనకు పోటీ చేసిన అన్ని నియోజక వర్గాల్లో విజయం సాధించడానికి పవన్ కళ్యాన్ తోపాటు తెరవెనుక చిరంజీవి క్రియాశీలకంగా వహించారనే అభిప్రాయంలోనూ ప్రధాని మోది ఉన్నారు. ఈ కూటమి ప్రభుత్వమే కేంద్రంలో తనకు మద్దతుగా నిలిచింది. కేంద్రంలో మోది ప్రభుత్వ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ ఎంపీలు, జనసేన ఎంపీలు ప్రధాన కారణం కావడంతో రాష్ట్ర అవసరాలు తీర్చడంలో ప్రధాని అన్ని సమయాల్లోనూ ముందు ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే జరిగిన సంక్రాంతి కార్యక్రమానికి హాజరైన ప్రధాని చిరంజీవి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనిపరిచారు. చిరంజీవితో కలిగిన ఈ బాండింగ్ ఎటునుంచి ఎటువైపునకు వెళుతుందోనని అన్ని వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా చిరంజీవి మనస్తత్వం తెలిసిన సినీ ప్రముఖులైతే ఇక ఆయన రాజకీయ జీవితానికి తెరపడినట్టేనని చెబుతున్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలో ఎవరు ఎంత ప్రాధాన్యత ఇచ్చినా, ఎటువంటి పదవులు ఇస్తామని ఆశ చూపినా, ఆయన రాజకీయాల వైపు ఆకర్షితులు కారనే చెబుతున్నారు. సినీ రంగంలో ఆయనకు పాత్రలు తగ్గినా, సినిమాలు తగ్గినా ఇక్కడే ఉండిపోతారని, కుమారుడు రామ్ చరణ్ భవితవ్యానికి సమయం కేటాయిస్తారని చెబుతున్నారు. మరోవైపున చిరంజీవి కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని, ఇయన ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారని చెబుతున్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సాన్నిహిత్యం కొనసాగుతూనే ఉంది. ఇక బిజేపే ఏపీలో తన పార్టీని మరింత పటిష్టం చేయాలనే ఆలోచనలో ఉంది. ఇందుకు చిరంజీవి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ లను ఉపయోగించుకోవాలనే భావనలో ఆ పార్టీ ఉంది. పవన్ కళ్యాన్, చిరంజీవిలు బిజేపీతో కలిసి ప్రయాణం చేస్తే ఏపీలో రాజకీయ సమీకరణలు అనూహ్యంగా మారిపోతాయనే భావన రాజకీయ వర్గాల్లో వినపడుతోంది. అయితే కాలమే దీనికి సమాధానం చెబుతుందని పలువురు భావిస్తున్నారు.



- ఎంపీ ధర్మపురి ఆగ్రహం

# కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సంక్రాంతి పండగ రోజు తెలంగాణ రైతాంగానికి పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ బహుమతిగా ఇచ్చారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఏదో సాధించామని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ఆయన ఆగ్రహించారు. బీఆర్ఎస్ పాలనలో అనేక రంగాలు కుంటుపడిపోయాయని అరవింద్ విమర్శించారు. పదేళ్లలో కరెంటు అదనంగా ఉత్పత్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే జైలుకు వెళ్లి వచ్చారని, ఇప్పుడు కేటీఆర్ సైతం జైలుకు వెళ్తారని ఎంపీ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడడం అనవసరమని, ఆ పార్టీ త్వరలో భూస్థాపితం అవుతుందని ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయశాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదంటూ ఎంపీ చురకలు అంటించారు. దమ్మింటే తుమ్మల చెరకు ఫ్యాక్టరీలు తెరిపించాలని సవాల్ చేశారు. మంత్రి తుమ్మల లేఖలు రాస్తే పసుపు బోర్డు రాలేదని ఎంపీ ధర్మపురి చెప్పుకొచ్చారు. పసుపు బోర్డు ఏర్పాటులో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పాత్ర ఎంతో ఉందని ఎంపీ ధర్మపురి తెలిపారు. నిజామాబాద్‌కి పసుపు బోర్డు తీసుకొస్తాననే పూర్తి నమ్మకం తనకు ఉండేదని చెప్పారు. అదే నమ్మకంతో కష్టపడి పని చేసినట్లు చెప్పుకొచ్చారు. తన ప్రయత్నాలు ఫలించి సంక్రాంతి పండగ రోజు బోర్డును రైతన్నలకు ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నేపథ్యంలో ఎన్నో రాజకీయాలు జరిగాయని, 2019 నుంచి ఇప్పటివరకూ తనను ఎలా టార్గెట్ చేశారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసని ఆయన చెప్పుకొచ్చారు. గుండాలను పంపించి తన ఇళ్లపై దాడి చేశారని, అయినా తాను మాత్రం తలొగ్గలేదని అన్నారు. తెలంగాణ బీజేపీ నేతల కృషి ఫలితంగానే 33 ఏళ్ల తర్వాత దేశంలో పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందని ఎంపీ అరవింద్ చెప్పారు. పసుపు బోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డి ఎంపికయ్యారని, తన రాజకీయ ఎదుగుదలలో ఆయన పాత్ర ఎంతో ఉందని అరవింద్ తెలిపారు. పల్లె గంగారెడ్డిది రైతు కుటుంబమని, దీని వల్ల అన్నదాతల కష్టాలు ఆయనకు బాగా తెలుస్తాయని చెప్పారు. దీని వల్ల వారికి మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉంటుందని ఎంపీ చెప్పుకొచ్చారు. పల్లె గంగారెడ్డి కష్టజీవని పసుపు రైతుల ఆదాయం రెట్టింపు చేసే చర్యలు ఆయన చేపడతారని అరవింద్ చెప్పుకొచ్చారు. పసుపు బోర్డు రావడంతో ఆయనపై మరింత బాధ్యత పెరిగిందని ఎంపీ అరవింద్ చెప్పారు. పసుపు బోర్డు వల్ల కేవలం పసుపు రైతులకే ఉపయోగం ఉంటుందని కొంతమంది భావిస్తున్నారని, కానీ దాని వల్ల అందరికీ లాభం ఉంటుందని ఎంపీ అరవింద్ చెప్పారు. మరిన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చుకుంటే పసుపు మాత్రమే కాకుండా ఇతర పరిశ్రమలు సైతం వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నిజామాబాద్‌లో అల్లం, పసుపు, కూరగాయలు అనేక పంటలు పండుతాయని ఆ రైతలకూ లబ్ధి చేకూరే అవకాశం ఉందని చెప్పారు. అలాగే నిజామాబాద్ ప్రాంతంలో బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారని, ప్రస్తుతం వారి జీవనోపాధి తక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. పసుపు బోర్డుతో వారికీ ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. నిజామాబాద్ ప్రజలకు లిక్కర్ వద్దు పసుపు బోర్డు ముద్దంటూ ఆయన స్లోగన్ చెప్పారు. తాను రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చానని, భవిష్యత్తులో మరిన్ని హామీలు నెరవేరుస్తానని చెప్పుకొచ్చారు. నిజామాబాద్‌లో 10 రైల్వే ఆర్వోబీలు నిర్మించాలని, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ తాను ముందుకెళ్తానని ఎంపీ అరవింద్ చెప్పారు.

# రాష్ట్ర కమల దళపతి ఎంపికకు రంగం సిద్ధం

- పలువురు దరఖాస్తు
- అధిష్టానం పరిశీలనలో ముగ్గురు
- పరిశీలనలో వైజాగ్ మాధవ్, నెల్లూరు సురేష్ రెడ్డి, శ్రీకాళహస్తి కోలా ఆనంద్ : పురందేశ్వరికి పదోన్నతి

నెల్లూరు బ్యూరో మెజర్ న్యూస్ :బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముగింపుదశకు చేరుకొంది . సభ్యత్వ ప్రక్రియతో ప్రారంభమైన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఇక జిల్లా అధ్యక్షుల ఎంపికతో ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక, ఆ తరువాత జాతీయ అధ్యక్ష ఎంపికతో ముగియనుంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకుముందు దగ్గుపాటి పురంధరేశ్వరిని రాష్ట్ర బిజెపి చీఫ్ గా అధిష్టానం నియమించింది. ఎన్నికల ప్రక్రియ పూర్తియై తిరుగులేనివిజయాన్నికూటమి పొందటంతో ఇక రాష్ట్రంలో, కేంద్రంలో అధ్యక్షులు మార్పు తథ్యం అన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ లకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో మాత్రం తన ఆలోచన విధానాన్ని కేంద్రం మార్చుకొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి . రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గానికే రాష్ట్ర అధ్యక్ష భాధ్యత అప్పగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో పార్టీ లో సీనియారిటీ , అనుభవం సంఘ పరివార్ అనుబంధసంస్థల అభిప్రాయం పరిగణలోకి తీసుకొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ నెల 6 , 7వతేదీల్లో బిజెపి జతీయ సాహసంఘటన కార్యదర్శి శివప్రకాష్ జీ రాష్ట్ర పర్యటన ప్రాధాన్యత సంతరించుకోంది.

ఆయన ఏడు రాష్ట్రాల కు రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక, దానికి అవసరమయిన పార్టీలో అందరి అభిప్రాయసేకరణ చేపట్టాలని ,అందులో ఆంధ్రప్రదేశ్ ఒకటి ఉండటంతో శివ ప్రకాష్ జీ వైజాక్ కు ఇటీవల విచ్చేసి ఎం ఎల్ ఎ లు , ఎంపి ల తదీతర నాయకుల అభిప్రాయసేకరణ చేపట్టినట్లు తెలిసింది . ఇందులో వైజాక్ కు చెందిన బిజెపి సీనియరు నేత మాజీ ఎం ఎల్ సి పి .వి .చలపతిరావు కుమారుడు పి .వి .యెన్ మాధవ్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. సుదీర్ఘకాలం పాటు అయన తండ్రి చలపతిరావు జనసంఘ్ నుంచి పార్టిలో ఉండటం మాధవ్ పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహించడం ఇది ఆయనకు కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు.

తరువాత నెల్లూరుకు చెందిన సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పెరును కుడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు పార్టి వర్గాలు పేర్కొంటున్నాయి . ఆయన ప్రస్తుతం బిజెపి కిసాన్ మోర్చ జతీయ అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు . ఇటీవల కేంద్ర కమిటీ సభ్యత్వం నమోదులో సన్నపురెడ్డికి తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు ,పల్నాడు ,బాపట్ల జిల్లాలకు రిటర్ నింగ్ ఆఫీసర్ గా నియమించడం సమర్థవంతంగా ఈ జిల్లాల్లో 25 లక్షల సభ్యత్వనమోదు చేయడం జరిగింది. ఇంతేకాకుండా ఉమ్మడిరాష్ట్రంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో







రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా, అధికారప్రాదినిదిగా ,అనేకభత్యాయతలు నిర్వహించివుండటమేకాకుండ ఏబీవీపీ విద్యార్థి నాయకునిగా, సంఘ పరివార్ విదేయుడుగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రీజియన్ ఏపీ ఎస్ ఆర్ టిసి ఛైర్మన్ గా బాద్యతలు నిర్వహిస్తున్న సన్నపురెడ్డి సురేష్ రెడ్డి కి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో సంఘ్ పెద్దలు ఎప్పటినుంచో సన్నపురెడ్డి పేరును కూడా అధిష్టానానికి పరిశీలించాలని సూచించినట్లు తెలిసింది. ఈ పార్టీ, సంఘ్ పరివారానికి విదేయుడుగా ఉన్న సన్నపురెడ్డి సురేష్ రెడ్డి వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. కాగా శ్రీకాళహస్తికి చెందిన కోలా ఆనంద్ పేరు వినిపిస్తున్నప్పటికీ అధిష్టానం ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కమల దళపతి ఎంపికపై శివ ప్రకాష్ జీ జరిపిన అభిప్రాయ సేకరణ ఒక కొలిక్కి వచ్చినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఒక వారం లోపు జిల్లా అధ్యక్షుడు ఎంపిక పూర్తి అయిన తరువాత రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక పూర్తి కావచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# లిక్కర్, ఇసుక స్కాముల్లో త్వరలో అరెస్టులు

- రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది
- నెలాఖరులోపు నామినేటెడ్ పోస్టులను ప్రకటిస్తాం
- దిగువ స్థాయి నుంచి పార్టీని నిర్మిస్తున్నాం
- పార్టీని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరిస్తున్నాం
- చంద్రగిరి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్



అమరావతి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినప్పటికీ ఇంకా వైసీపీ హయాంలో జరిగిన స్కాములు, దారుణాలపై చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్న క్యాడర్‌కు నారా లోకేశ్ సూటి సందేశం పంపించారు ఏపీలో త్వరలో లిక్కర్,ఇసుక స్కాముల్లో చాలా మంది అరెస్టు అవుతారని ప్రకటించారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుందని ఆయన చెబుతున్నారు. సంక్రాంతి సంబరాల కోసం.. నారా వారి పల్లె వచ్చిన ఆయన చంద్రగిరి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్ ను పక్కన పెట్టలేదని.. దాని పని అది చేసుకుపోతుందన్నారు. ఏపీలో గత ప్రభుత్వ హాయాంలో లిక్కర్, ఇసుక వ్యవహారం భారీ అవినీతి జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. ప్రభుత్వం మారగానే ఈ అంశాల్లో విచారణకు సీఐడీని అదేశిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అసెంబ్లీలో ప్రకటన చేశారు. సీఐడీ కేసులు నమోదు చేశారు. మైనింగ్ వ్యవహారంలో వెంకటరెడ్డి అనే అధికారిని అరెస్టు చేశారు కానీ ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. ఇతర అరెస్టులు జరగలేదు. ఇందులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి సహా చాలా మంది ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక లిక్కర్ స్కామ్ ను అతి పెద్ద దోపిడీగా టీడీపీ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. వైసీపీ ప్రభుత్వం రాగానే లిక్కర్ పాలసీ మార్చి కేవలం జే బ్రాండ్స్ మాత్రమే అమ్మి వేల కోట్లు కాజేశారని ఆరోపిస్తున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఇప్పటికే పలు కేసులు నమోదు చేశారు. సీఐడీ అంతర్గతంగా దర్యాప్తు చేస్తోంది. జే బ్రాండ్ల డిస్టిలరీల్లోనూ సోదాలు నిర్వహించారు. పలు సాక్ష్యాలు దొరికాయని.. ఆ జే బ్రాండ్లకు బినామీ ఓనర్లు వైసీపీ ముఖ్యనేతలేనని టీడీపీ నేతలు అంటున్నారు. ఏపీబీసీఎల్ ఉన్నతాధికారిగా పని చేసిన వాసుదేవరెడ్డిని అరెస్టు చేసేందుకు సీఐడీ ప్రయత్నిస్తోంది.కానీ ఇంకా అరెస్టులు చేయలేదు. వ్యూహాత్మకంగానే ఇంకా అరెస్టులు చేయలేదని లేదని చెబుతున్నారు. ఇప్పుడు నారా లోకేష్ చంద్రగిరిలో ఈ కేసుల ప్రస్తావన తీసుకు రావడం ఆసక్తికరంగా మారింది. మరో వైపు పార్టీ క్యాడర్ కు నెలాఖరులోపు నామినేటెడ్ పోస్టులను ప్రకటిస్తామని నారా లోకేష్ తెలిపారు.పార్టీ నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరిస్తున్నామని దిగువ స్థాయి నుంచి పార్టీని నిర్మిస్తామన్నారు. చంద్రగిరిలో నారా లోకేష్ ముఖ్య కార్యకర్తలతో అంతర్గతంగా సమావేశమయ్యారు. రాష్ట్రవ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నందున చక్కదిద్దడంపై ఇప్పటి వరకూ ఎక్కువ దృష్టి పెట్టామని చెప్పినట్లుగా తెలుస్తోంది.

# కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలు

- కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండిలా.. అర్హతలు ఇవే..!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని లక్షలాది ప్రజలు ఎప్పటి నుంచో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. వారందరికీ ప్రభుత్వ శుభవార్త చెప్పింది. ఈ నెల 26 అంటే, గణతంత్ర దినోత్సవం రోజు నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి. అయితే, తెలంగాణలో ఇటీవలె కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గ దర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాం. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు. మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి..మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు.

ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు. అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలిడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

### ఉద్యోగుల పదవీ విరమణ
# వయసు పెంచితే నిరుద్యోగులకు నష్టం

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేశారు
- ఉద్యోగుల వయోపరిమితి పెంచితే 40 వేల మంది నిరుద్యోగులకు నష్టం
- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచరాదు
- సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 61 సంవత్సరాలు, 63 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తూ నట్లు తెలుస్తుంది. ఈ ప్రతిపాదనకు వెంటనే విరమణ తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగం లేక 16 లక్షల మంది నిరుద్యోగులు రోడ్ల మీద తిరుగుతూ తమ శతృత్తులు వృధా చేసుకుంటున్నారు. ఇంకా విరమణ వయసు పెంచితే నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు రాత్రింబవాళ్లు ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేశారు.. ఇప్పుడు వారికి ఉద్యోగాలు రాకుండా చేయడం ద్రోహం కాదా అని అన్నారు. పదవి విరమణ వయసు పెంచితే 40 వేల ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తారని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు అన్ని కలిసి 70000 దాటలేదు ఈ హామీ పూర్తిగా కాకుండా ఇంకా ఉద్యోగ అవకాశాలు తగ్గించడం న్యాయం కాదు.. ఉద్యోగుల పదవి విరమణ వయసు పంచితే రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా హార్దిక భారం పడుతుంది సీనియర్ ఉద్యోగుల జీతం ఒక లక్ష నుండి మూడు లక్షల వరకు ఉంది. మీరు రిటర్న్ అయినా వారి స్థానాలు భర్తీస్ చేస్తే కొత్తవారికి 40 నుంచి 60 వేల వరకు జీతాలు ఉంటుంది రిటైర్ అయ్యే 40000 మంది స్థానాలు లక్ష యాభై ల మందికి భర్తీ కావచ్చు. పెట్రోల్ బంక్ వయసు పెంచాలని ఏ ఉద్యోగ సంఘం కోరడం లేదు. ఏ ఉద్యోగి కోరలేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కోరలేదు. ఏకపక్షంగా ప్రభుత్వం ఇలా నిర్ణయం నిర్ణయం తీసుకోవడం సరైన పద్ధతి కాదనీ సీఎం రేవంత్ రెడ్డికి రాశుల లేఖలో పేర్కొన్నారు.

# సంక్రాంతిని సాగనంపే

# ముక్కనుమ

## లేగదూడలకూ పూజలు
## రథం ముగ్గులతో అలరింపులు



**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండగ ఒక్కో దగ్గర ఒక్కోలా ఉంటుంది. కొన్నిచోట్ల భోగి, సంక్రాంతి, కనుమ అని మూడురోజులు జరుపుకుంటే, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ముక్కనుమ అని నాలుగవ రోజు కూడా జరుపుకుంటారు.కనుమ రోజు వ్యవసాయ దారులు తమకు వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉండే పశువులను బాగా అలంకరిస్తారు. కొన్ని ప్రాంతాల్లో కోడిపందాలు కూడా నిర్వహిస్తారు.కానీ జంతుహింస సరికాదని ప్రభుత్వాలు వీటిని నిషేధించాయి. కనుమ రోజున మినుము తినాలని దానిలోని ఐరన్ శరీరానికి మేలు చేస్తుందని అంటారు. ఇక కనుమ రోజున వివిధ పని ముట్లతో పనిచేసేవారు, రైతులు వారి వ్యవసాయ పనిముట్లకు కనుమ రోజున కడిగి శుభ్రం చేసుకుని, పూజలు చేస్తారు. కానీ..వాస్తవానికి నాలుగో రోజున గ్రామదేవతలకు పసుపు కుంకుమ ఇచ్చి గ్రామాన్ని, తమని రక్షించమని వేడుకుని బలిస్తారు. ఈ రోజున నాన్ వెజ్ తింటారు. అందుకే ఈ రోజున ముక్కల కనుమ అంటారు..అదేనండీ ముక్కనుమ. మరి సంక్రాంతి సంబరాల్లో ముక్కనుమ రోజు ఏం చేస్తారంటే..**

భోగి, సంక్రాంతి రోజుల్లో మాంసాహారం ముట్టుకోరు. తర్వాతి రోజైనా కనుమ, ముక్కనుమ రోజుల్లో ఎవరికి నచ్చిన మాంసాహారాన్ని వాళ్ళు భుజిస్తారు. నిజానికి కనుమ రోజు కూడా మాంసాహారాన్ని ముట్టుకో వద్దని కొంతమంది పండుతులు చెబుతున్నారు. ముక్కనుమతో సంక్రాంతి పండగ ముగుస్తుంది. ఈరోజున గ్రామదేవతలకు పసుపు కుంకుమ ఇచ్చి పూజలు చేస్తారు. అందువల్ల మాంసాహారాన్ని ఇష్టపడేవాళ్ళు తమకు ఇష్టమైన వంటకాలను చేసుకుని తింటారు. అందుకే ముక్కల కనుమ, ముక్కనుమ అన్న పేరు వచ్చిం దని కొందరి అభిప్రాయం. వ్యవసాయంలో పశువుల ప్రాముఖ్యత చాలా కీలకమైనది. ఇప్పుడు వ్యవసాయానికి సరికొత్త యం త్రాలు వచ్చాయి. పూర్వ రోజుల్లో మాత్రం ఎడ్లు, గోవుల పేడ, వ్యర్థాలతో పిడకలు చేసి పొలానికి ఎరువుగా ఉపయోగించేవారు. పొలానికి ఎరువు చల్లిన తర్వాత ఎడ్లతో భూమిని దున్ని విత్తనాలు చల్లి వడ్లను పండించేవారు. ఈ విధంగా పశువులను ప్రాణంగా చూసుకునేవారు. పండించిన ధాన్యాన్ని తీసుకురావడానికి కూడా పశు సంపదను ఉపయోగించేవారు. అటువంటి పశు సంపదను గౌరవించడం సూచనగా సంక్రాంతి మరుసటి రోజు ఉదయాన్నే ఆరు గంటల సమయంలోనే ఇంట్లో చిన్న పెద్ద అందరూ కలిసి పొలంలో పశువులను శుభ్రంగా కడిగి పసుపు బొట్లు పెట్టి, గజ్జలు, పూలదండలతో అలంకరణ చేసేవారు.

### తమిళనాట ముక్కనుమ

సంక్రాంతి నాలుగో రోజును తమిళనాడులో కూడా ఘనంగా జరుపుకొంటారు. వారు ఈ రోజుని కరినాళ్ అని పిలచుకుంటారు. ఈ రోజు చుట్టాలను కలుసుకుంటే మంచిదని చెబుతారు. ఒకరకంగా బంధుత్వాలను కలుపుకునేందుకు, సంబంధీకుల మంచిచెడులను పరామర్శించేందుకు ఈ రోజున మంచిదని నమ్ముతారు. అంతేకాదు, ఈ రోజున కుటుంబసమేతంగా వనభోజనాలకు వెళ్లే ఆనవాయితీ కూడా ఉంది.

### మాంసాహార వంటకాలు :

ఈ సంక్రాంతి పండుగలో నాల్గవరోజును ముక్కనుమ అంటారు. ముక్కనుమ నాడు సాధారణంగా మాంసాహార ప్రియులు తాము ఇష్టపడే వివిధ మాంసాహార వంటకాలను వండుకుని కుటుంబ, బంధు, మిత్రులతో కలిసి తిని ఆనందిస్తారు. పండుగలోని మొదటి మూడు రోజులు కేవలం శాఖహారమే భుజించాలి. ఇది శాస్త్రీయమైన సాంప్రదాయం, ఆరోగ్యసూత్రం. మాంసాహారం తినకూడదు. ప్రకృతిలోని మార్పు వలన సప్త ధాతువుల మిలితమైన మానవ శరీరంలో కూడ మార్పు చోటు చేసుకుంటుంది. అది మానవ శరీరానికి హాని చేయకుండా ఉండేందుకే ఎక్కువ నువ్వులతో ముడిపడిన పిండి వంటకాలను ఏర్పాటు చేసారు.

### ఉత్తరాయణం వైపు ప్రయాణం చేయనున్న సూర్యుడు

ఈ మకర సంక్రాంతితో సూర్యభగవాణుడు ఉత్తరాయణం వైపు ప్రయణం చేయడాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. భోగి, సంక్రాంతి, కనుమ అనేవి దైవాన్ని , ప్రకృతిని, పశుపక్షాదులను అంటే మన జీవించడాని సహాయపడిన ప్రాణులను గౌరవించి వాటిని పూజించుకునే గొప్పనైన సంస్కృతిని మన పూర్వీకులు మనకు ఆచరించి తెలియజేసారు. కాలం మారుతున్నకొద్ది మన సనాతన సంస్కృతి సాంప్రదాయలను మరచిపోతున్నాం. ఇది ఎంత వరకు మంచిది ఒకసారి ఆలోచించాలి.



### రథం ముగ్గు

ముక్కనుమ రోజు వాకిట్లో రథం ముగ్గు వేస్తారు. దాన్ని పక్కింటి వారి వాకిట్లో రథం ముగ్గుతో కలిపేస్తూ ఊరు మొత్తాన్ని కలిపేస్తారు. సూర్యుడు ఉత్తరాయణం వైపు కదిలే గమనాన్ని గుర్తు చేస్తూ ఇలా రథంతో స్వాగతం పలుకుతారని చెబుతారు.

### చిన్నపిల్లలకు ముక్కులు కుట్టేవారు

ముక్కనుమ రోజు చిన్నపిల్లలకు ముక్కులు కుట్టేవారని తెలుగు ఉపాధ్యాయులు మోహన్ రావు అంటున్నారు. ముక్కు కుట్టడంఅనేది చిన్న పిల్లలకు ఓ పండగ వాతావరణంలో చేసేవారని అంటు న్నారు. సంవత్సరంలో ఒకసారి మాత్రమే ఈ పనులు చేసే వారని సంవత్సరం మధ్యలో ఎప్పుడు కూడా ముక్కులు కుట్టేవారు కాదని అంటున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పూర్వం రోజుల్లో ఎంతో తొందరగా ఉండేవని అంటున్నారు. నేటి రోజులో ఇవన్నీ కనుమరుగైపోయాయి. సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరం యువత పట్టించుకోవడం లేదని అంటున్నారు.

### ఆరోగ్య సూత్రాలు దృష్టిలో ఉంచుకుని...

కనుమ అంటే పశువులను గౌరవించి పూజించే పండగా అని చెప్పుకుంటాం. అంటే సాటి ప్రాణులను గౌరవించే సంస్కారం మనలో దైవత్వం ఉంటేనే వస్తుంది. అంతలోనే మాంసాహారం తినడంలో ఎంతవరకు న్యాయమో ఆలోచించాల్సి ఉంది. మన పెద్దలు పూర్వీకులు మన ఆరోగ్య సూత్రలను దృష్టిలో పెట్టుకుని ఆయా పండుగలలో ఆహార నియమాలను పాటించేలా చేసారు. వాటిని పెడచెవిన పెడితే ఎవరికి నష్టమనేది ఆలోచించాలి. నా ఉద్దేశ్యం మాంసాహారం తినే వారిని వద్దని నేను చెప్పడం లేదు కాని ఈ భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజుల పండగలలో మాంసాహార భక్షణ చేయాలనే నియమం ఎక్కడ లేదు. ఇది కేవలం వ్యక్తిగతంగా కల్పించుకున్నదే! అసలు ముక్కనుమ అనేది శాస్త్రాల్లో లేదని..ఎవరో తీసుకువచ్చి కనుమకు అతికించారని అలా అలా ప్రచారంలోకి వచ్చిందని అంటారు. మరో వాదన ప్రకారం ముక్కనుమ అనేది ఉందంటారు. ఈ రెండు వివాదాల మధ్య ఈ పండగ కొన్ని చోట్ల జరుపుతున్నారు, మరికొన్ని చోట్ల వదిలేస్తున్నారు. అయితే పండుగలకు సంబంధించి అనవసర వివాదాలు, వాదనలు పెట్టుకునే కన్నా మీరు విశ్వసిస్తే జరుపుకోండి లేదంటే వదిలేయండి..అంతే కానీ మనకు తెలిసింది మాత్రమే వాస్తవం అన్నట్టు వాదనకు దిగడం ఎంతమాత్రం సమర్ధనీయం కాదన్నది తెలుసుకోండి అంటారు పండితులు.

### పిండివంటలు

మొదటి మూడు రోజుల్లోనూ పొంగలితో పాటు, సకినాలు, చేగోడిలు, కారపూస, అరిసెలు, అప్పాలు, నువ్వుల ముద్దలు మొదలైన పిండి వంటలు చేసి తిని ఆనందిస్తారు. సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా గాలిపటాల (పతంగుల)ను ఎగురవేసి ఆనందిస్తారు. ఈ పండుగ రోజులలో ప్రతిరోజూ వేకువజాముననే హరిదాసులు సంకీర్తనలు చేస్తూ ప్రతి ఇంటికి తిరిగి దానములు స్వీకరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ఇక గంగిరెద్దులవారు ఎద్దులకు ఆకర్షణీయ దుస్తులు, రంగులు వేసి వాటిని ఇంటి ముందుకు తెచ్చి పాటలు పాడి దానం స్వీకరిస్తారు. కొంతమంది కనుమ రోజు మాంసాహారం తినవచ్చునని అనుకుని వారికి వారే కల్పించుకుని తినేస్తుంటారు. అది ఎంత మాత్రం సరైనది కాదు. మన భారతీయ హిందూ సంస్కృతి చాలా గొప్పనైనది. సంస్కృతి అంటే బాగుచేయునది అని అర్థం. అనాది నుండి ప్రధానమైనది మతం – హిందూ మతము భాయాం రతా: = భారతా.. అనగా ఆత్మజ్ఞానము నందు ఆసక్తులైనవారు అని భావం.



### గాలిపటాల సందడి

సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా గాలిపటాల (పతంగుల)ను ఎగురవేసి ఆనందిస్తారు. ఈ పండుగ రోజులలో ప్రతిరోజూ వేకువ జాముననే హరిదాసులు సంకీర్తనలు చేస్తూ ప్రతి ఇంటికి తిరిగి దానములు స్వీకరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ఇక గంగిరెద్దులవారు ఎద్దులకు ఆకర్షణీయ దుస్తులు, రంగులు వేసి వాటిని ఇంటి ముందుకు తెచ్చి పాటలు పాడి దానం స్వీకరిస్తారు.



### సావిత్రి గౌరివ్రతం

ముక్కనుమ నాడు సావిత్రి గౌరివ్రతం చేసే మహిళలకు దీర్ఘ సుమంగళీ ప్రాప్తం చేకూరుతుందని విశ్వాసం. బొమ్మల నోము' పడతారు. దేవిని తొమ్మిది రోజులు పూజించి తొమ్మిది పిండివంటలతో రోజూ నివేదన చేసిన పిదప ఆ మట్టి బొమ్మలను పుణ్య తీర్థమందు నిమజ్జనం చేస్తారు. వివాహం కావలసిన కన్నెపిల్లలు కూడా ఈ బొమ్మలనోములో పాల్గొంటూ వుంటారు. ముత్తయిదువులను పేరంటానికి పిలిచి, మట్టిబొమ్మల మధ్య పసుపు గౌరీదేవిని వుంచి పూజిస్తారు. అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పిస్తూ ముత్తయిదువులకు పండ్లు, తాంబూలం వాయనంగా ఇస్తారు.అలాగే దూడల పండుగ అని కూడా అంటారు. ముక్కనుమ నాడు గోవులను, ఎద్దులను మాత్రమే పూజిస్తారు. పశువుల పండుగ అంటేనే పశువులకు విశ్రాంతి. ఆ రోజు పొలం పనులు చేయరు.ఉదయమే పశువులను శుభ్రంగా కడిగి కొమ్ములకు రంగులు పూసి అందంగా అలంకరిస్తారు. కొమ్ములకు మువ్వలు, మెడలో గంటలు కడతారు.



## బీజీటీలో స్కాట్ బోలాండ్ ముఖ్యమైన పాత్ర పోషించాడు : అశ్విన్

ఇటీవల ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ ముఖ్యమైన పాత్ర పోషించాడని భారత జట్టు మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ పేర్కొన్నాడు. బోలాండ్ను జట్టులో ఎంపిక చేయకపోయి ఉంటే.. భారత జట్టు సిరీస్ను కైవసం చేసుకుని ఉండేదని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 1-3 తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో భారత్ 295 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన పెర్త్ టెస్టులో.. ఆస్ట్రేలియా బోలాండ్ను ప్లేయింగ్ 11లో చేర్చలేదు. అయితే అడిలైడ్ టెస్టులో జోష్ హేజిల్వుడ్ గాయపడడంతో స్కాట్ బోలాండ్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బ్రిస్బేన్ టెస్టో బోలాండ్ మళ్లీ బెంచ్కు పరిమితం కాగా.. ఆ తర్వాత అతను మెల్బోర్న్, సిడ్నీ టెస్టుల్లో ఆడాడు. బోలాండ్ జట్టులో ఉండటం ఆస్ట్రేలియా జట్టు అదృష్టమని అశ్విన్ చెప్పాడు. బోలాండ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలోని ఐదు మ్యాచ్లలో మూడు మాత్రమే ఆడినప్పటికీ అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్గా నిలిచాడు. బోలాండ్ చివరి రెండు టెస్టుల్లో 16 వికెట్లు పడగొట్టాడు.. దీంతో ఆస్ట్రేలియా సిరీస్ను గెలుచుకుంది. 2014-15 తర్వాత తొలిసారిగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా భారత్ను ఓడించింది. గత నాలుగు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలను కోల్పోయిన కంగారూ జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ సిరీస్ విజయంతో ఆస్ట్రేలియా ఫైనల్స్లో చోటు దక్కించుకుంది.

# భారత్ రికార్డు విజయం





## 304 పరుగుల భారీ తేడాతో ఐర్లాండ్ చిత్తు




ఐర్లాండ్తో మూడు వన్డేల సిరీస్ను భారత మహిళా జట్టు క్లీన్స్వీప్ చేసింది. రాజ్కోట్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్లో టీమ్ఇండియా 304 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ రికార్డు స్థాయిలో 435 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 131 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ సారా ఫోర్బ్స్ (41) టాప్ స్కోరర్. ఓర్లా (36) ఫర్వాలేదనిపించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, తనుజా కాన్వార్ 2.. టిటాస్ సధు, సయాలి, మిన్ను ఒక్కో వికెట్ తీశారు. పరుగులపరంగా భారత్ అత్యధిక తేడాతో విజయం సాధించిన మ్యాచ్ ఇదే. అంతకుముందు ఐర్లాండ్పైనే 2017లో 249 పరుగుల తేడాతో టీమ్ఇండియా గెలిచింది.

ఏ దశలోనూ..

ఇప్పటికే సిరీస్ను కోల్పోయి కష్టాల్లో పడిన ఐర్లాండ్కు భారత్ కొండంత లక్ష్యం నిర్దేశించింది. 436 పరుగుల టార్గెట్ను ఛేదించాలంటే మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడాలి. కానీ, భారత బౌలర్ల దెబ్బకు స్వల్ప వ్యవధిలోనే ఐర్లాండ్ వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ గాబీ లూయిస్ (1), కౌల్టర్ (0) దారుణంగా విఫలమయ్యారు. మరో ఓపెనర్ సారా ఫోర్బ్స్ మాత్రం ఉన్నంతసేపు కాస్త నిలకడగా ఆడింది. ఓర్లా (36)తో కలిసి మూడో వికెట్కు 64 పరుగులు జోడించింది. మరోసారి భారత బౌలర్లు విజృంభించారు. ఓర్లాతోపాటు లారా డెలానీ (10), లేహ్ పాల్ (15), కెల్లీ (2) పెద్దగా ప్రభావం చూపించలేదు.

స్మృతి, ప్రతీక సెంచరీలు..

టాస్ నెగ్గిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఓవర్ నుంచే ఓపెనర్లు స్మృతి మంధాన (135), ప్రతీకా రావల్ (154) దూకుడు ప్రదర్శించారు తొలి వికెట్కు 233 పరుగులు జోడించారు. ఈ క్రమంలో వన్డేల్లో భారత్ తరఫున వేగవంతమైన (70 బంతుల్లో) సెంచరీ సాధించిన బ్యాటర్గా స్మృతి నిలిచింది. మంధాన పెవిలియన్కు చేరిన తర్వాత రిచా ఘోష్ (59)తో కలిసి ప్రతీకా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. రిచా ఔటైనప్పటికీ తేజల్ (28), హర్లీన్ (15)తో కలిసి ప్రతీకా భారీగా పరుగులురాబట్టింది. ఈ క్రమంలో కెరీర్లోనే తొలి సెంచరీని నమోదు చేసింది. దీంతో తొలిసారి టీమ్ఇండియా 400+ స్కోరును నమోదు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2.. కెల్లీ, ఫ్రేయా, డెంప్సీ తలో వికెట్ తీశారు.

# రోహిత్ గొప్ప ప్లేయరే..



ఆస్ట్రేలియా పర్యటనలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ పేలవ ప్రదర్శనతో నిరాశపరిచాడు. మూడు టెస్టుల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేసిన అతడు.. ఒక్కసారి మాత్రమే రెండంకెల స్కోరు చేయడం గమనార్హం. అతడు టెస్టులకు వీడ్కోలు పలికేస్తాడని అంతా భావించారు. కానీ, తాను ఆ నిర్ణయం తీసుకోవట్లేదని అప్పుడే చెప్పేశాడు. తాజాగా బీసీసీఐ సమీక్ష సమావేశంలోనూ కొంతకాలం సారథిగా తానే ఉంటానని తెలిపినట్లు వార్తలూ వచ్చాయి. వాటిని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కొట్టిపడేశారు. అలాంటి వ్యాఖ్యలేమీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆసీస్ మాజీ పేసర్ బ్రెట్ లీ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ అద్భుతమైన ఆటగాడంటూనే.. టెస్టుల్లో అతడిని

## టెస్టుల్లోకి రావడం కష్టమే : బ్రెట్ లీ

చూడటం కష్టమేనని పేర్కొన్నాడు. ప్రస్తుతం రోహిత్ దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.

ఇప్పుడు భారత క్రికెట్లో ఇద్దరిపైనే ప్రధాన చర్చ సాగుతోంది. కెప్టెన్ రోహిత్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి. ఎవరి టెస్టు కెరీర్ ముగిసిందనేది ఇక్కడి ప్రశ్న. నేను మాత్రం రోహిత్ ఇక టెస్టు క్రికెట్ ఆడటం కష్టమేనని చెబుతా. ఎందుకంటే సుదీర్ఘ ఫార్మాట్లో కమ్బ్యాక్ రావడం చాలా కష్టం. ఆసీస్తో సిరీస్లో అతడి ఆటను చూశాక.. ఎవరైనా ఇదే మాట చెబుతారు. పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. విరాట్ కోహ్లి పరిస్థితి ఇందుకు భిన్నమేమీ కాదు. వీరిద్దరిని కట్టడి చేసేందుకు ఆసీస్ పక్కా ప్రణాళికలతో బరిలోకి దిగింది. అందులో సక్సెస్ అయింది. కనీసం విరాట్ ఒక్క సెంచరీ అయినా చేయగలిగాడు.

రోహిత్ మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. అందుకే, హిట్మ్యాన్ను మళ్లీ టెస్టుల్లో చూడటం కష్టమేనని గట్టిగా చెప్పగలను.

ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ షాట్ సెలక్షన్ కూడా బాగోలేదు. బంతి కోసం కనీసం వేచి చూడకుండా ఆడేందుకు ప్రయత్నించాడు. అందుకే, అతడు అనుకున్న విధంగా పరుగులు చేయలేకపోయాడు. చివరి టెస్టుకు వైదొలగాల్సిన పరిస్థితి ఎదురైంది. రోహిత్ గొప్ప ప్లేయర్ అనడంలో సందేహం లేదు. కానీ, ప్రతి ఒక్కరికీ ముగింపు దశ వస్తుంది. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్ వైదొలగడమే నన్ను షాక్కు గురి చేసింది. అది సరైన నిర్ణయంగా అనిపించలేదు. కెప్టెన్గా బెంచ్పై కూర్చోవడం చాలా కష్టంగా ఉంటుంది. కానీ, తన కంటే జట్టే ప్రథమ ప్రాధాన్యంగా భావించి పక్కకు వైదొలగడం మాత్రం అభినందనీయమే అని బ్రెట్ లీ వ్యాఖ్యానించాడు.

# ఇండియాకు ఇంగ్లిష్ పరీక్ష

## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే పుంజుకొనేనా..!



టీమ్ ఇండియాకు పొట్టి ప్రపంచకప్ గెలిచిన ఆనందం ఏడాది కూడా నిలవలేదు. ఆ టోర్నీ ముగిసిన నాటి నుంచి వరుస ఓటములను చవిచూస్తూ వస్తోంది. డబ్ల్యూటీసీ ఫైనల్కు అలవోకగా వెళ్లడం ఖాయమనుకొన్న వేళ.. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీసుల ఫలితాలతో జట్టు చతికిలపడింది. దీనికి తోడు డ్రెస్సింగ్ రూమ్ విషయాలూ అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దశలోనే బజ్బాల్తో క్రికెట్ను సమూలంగా మార్చేస్తామంటూ దూసుకెళ్తున్న ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు వస్తోంది. మరో వారంలో మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. ఈ సీజన్లో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.

వన్డేలే కీలకం..

తొలుత టీమ్ ఇండియా ఐదు టీ20ల్లో ఇంగ్లండ్ జట్టుతో తలపడనుంది. హారీ బ్రూక్, జోస్ బట్లర్, లివింగ్ స్టోన్, ఫిల్ సాల్ట్ వంటి అనుభవజ్ఞులతో ఆ టీమ్ బలంగా ఉంది. మరోవైపు భారత్కు కీలక అస్త్రమైన జస్ప్రీత్ బుమ్రా గాయం బారిన పడి విశ్రాంతిలో ఉన్నాడు. దీంతో పొట్టి సిరీస్లో భారం మొత్తం మహ్మద్ షమీ, అర్ష్దీప్ సింగ్, రవి బిష్ణోయ్ పైనే పడనుంది. ఈ సిరీస్లో షమీ సత్తా చూపిస్తే ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి బౌలింగ్ విషయంలో భారత్ చింత కొంచెం దూరం కానుంది. బ్యాటింగ్లో సూర్య కుమార్, హార్దిక్ మినహా మిగిలిన వారంతా కుర్రాళ్లే. సంజు శాంసన్, తిలక్ వర్మ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్ ఇలా అందరూ తమదైన రోజున మ్యాచ్ను గెలిపించగల సత్తా ఉన్నవారే.

ఎటొచ్చి.. వన్డేలే భారత్ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 2023 ప్రపంచకప్ తర్వాత భారత్ సరిగ్గా వన్డేలు ఆడలేదు. గతేడాది శ్రీలంకతో మూడు మ్యాచ్లు మాత్రమే ఆడింది. 27 ఏళ్ల తర్వాత లంకకు సిరీస్ కోల్పోయి ఓ చెత్త రికార్డును మూటగట్టుకొంది. మూడు మ్యాచ్లో 27 వికెట్లను లంక స్పిన్నర్లు కూల్చారు. ఇప్పుడు ఇంగ్లండ్తో వన్డే సిరీస్లో భారత్లోని పిచ్లపై జరగనుంది. ఆదిల్ రషీద్ వంటి నాణ్యమైన స్పిన్నర్ ఆ జట్టులో ఉన్నాడు. అతడికి అండగా లివింగ్ స్టోన్ వంటి వారు భుజం కాసే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత మ్యాచ్లకు వేదికైన యూఏఈ పిచ్లు స్పిన్నర్లకు సహకరించే అవకాశాలుండటంతో ఈ సిరీస్ భారత్కు వార్మప్గా ఉపయోగప డుతుందనడంలో సందేహం లేదు. వారి ముగ్గురికి గడ్డుకాలమే.. విమర్శల జడివానలో తడిసి ముద్దయిన స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మకు ఈ సిరీస్ కీలకం. ఇందులో రాణించకుండా ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్లి.. అక్కడా విఫలమైతే కెరీర్ కష్టాల్లో పడ్డట్లే. కాకపోతే కొన్ని నెలల క్రితం ఆడిన లంక సిరీస్లో రోహిత్ రాణించడం ఒక్కటే ఊరట. ఇక ఇప్పటివరకు కోచ్గా ఎలాంటి వండర్లు చూపని గంభీర్కు ఈ సిరీస్ అగ్ని పరీక్షే. బుమ్రా ఇంగ్లండ్తో వన్డే సిరీస్ నాటికి కోలుకుంటే షమీతో కలసి పేస్ దళాన్ని నడిపిస్తాడు.

రికార్డుల్లో భారత్దే పై చేయి..

ఇప్పటివరకు టీ20ల్లో ఇరు జట్లు 24 సార్లు తలపడితే.. 13 సార్లు భారత్, 11 సార్లు ఇంగ్లండ్ విజయం సాధించాయి. వన్డేల్లో 107 సార్లు పోటీపడ్డాయి. 58 సార్లు ఫలితం భారత్ పక్షాన నిలిచింది. 44 సార్లు ఇంగ్లండ్దే విజయం. ఐదు మ్యాచ్లు డ్రా.

# నేను స్పందించను..

## ఆ అంశానికి ఐసీసీనే ముగింపు పలకాలి : టెంబా బవుమా



ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ మూడో సీజన్ ఫైనల్కు తొలిసారి దక్షిణాఫ్రికా చేరుకుంది. జూన్లో లార్డ్స్ మైదానం వేదికగా ఆస్ట్రేలియాతో తలపడనుంది. తక్కువ మ్యాచ్లు ఆడిన సఫారీ జట్టు ఫైనల్కు రావడంపై పలువురు మాజీ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ మ్యాచ్లు ఆడినా సరే సౌతాఫ్రికాకు ఎలా అవకాశం ఇస్తారనేది వారి వాదన. మరోవైపు ఇంగ్లండ్ అత్యధికంగా 22 టెస్టులను ఆడగా.. దక్షిణాఫ్రికా మాత్రం 12 మ్యాచులను మాత్రమే ఆడటం గమనార్హం. ఇందులో ఎనిమిది గెలిచి అత్యధిక పర్సంటేజీతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఇంగ్లండ్ మాత్రం 22 ఆడి 11 విజయాలు సాధించినా ఆరో స్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇదే మాజీల అసంతృప్తికి కారణం. దీనిపై సఫారీ జట్టు కెప్టెన్ టెంబా బవుమా స్పందించాడు. ఐసీసీనే ఆ అసమానతలను తొలగించాల్సి ఉందని వ్యాఖ్యానించాడు. ఓ ఆంగ్ల వెబ్సైట్తో ముచ్చటిస్తూ పలు విషయాలను వెల్లడించాడు.

మేం డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరుకొన్నాం. జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించడం సంతోషం. క్రీజ్లో చాలా చురుగ్గా కదులుతున్నా. మంచి ఫామ్లో ఉన్నా. సఫారీ జట్టును నడిపించడం పెద్ద బాధ్యతతో కూడుకున్నదే. అభిమానులు మా నుంచి అత్యుత్తమ క్రికెట్ ఆశిస్తారు. మేం ఇప్పుడు అదే సాధించాం. ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంటే అంతకుమించిన అచీవ్మెంట్ మరొకటి ఉండదు. మేం ఫైనల్కు చేరుకోవడంపై బయట నుంచి చాలా వ్యాఖ్యలు విన్నా. కానీ, నేను వాటిపై స్పందించాలనుకోవడం లేదు. మేం ఇప్పుడు ఫైనల్కు చేరాం. నా మీద ఉన్న బాధ్యత కూడా అదే. తుది పోరులో మేం గెలవాలి. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫార్మాట్పైనా ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉందంటే అది కేవలం ఐసీసీ మాత్రమే. మేం కూడా అన్ని జట్లూ కనీసం మూడు టెస్టుల సిరీస్లను ఆడాలని కోరుకుంటున్నాం. భారత్తో మేం రెండు టెస్టుల సిరీస్ను మాత్రమే ఆడాం. దానిని 1-1తో సమం చేశాం. ఈ సీజన్లో ఇంగ్లండ్ 22 టెస్టులు ఆడింది. మేం 12 మాత్రమే ఆడాం . దాదాపు మాకంటే 50 శాతం ఎక్కువగా ఆ జట్టు ఆడింది. ఇదే అసమానతలకు దారితీసింది. దీనిని సరి చేయాల్సిన బాధ్యత ఐసీసీపైనే ఉంది అని బవుమా వ్యాఖ్యానించాడు.

ఆసీస్తో పోరుపై.. : ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే కఠిన సవాల్ తప్పదు. అత్యుత్తమ ప్రదర్శన ఇస్తేనే విజయం సాధించగలం. ఆసీస్తో ఫైనల్ ఆడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఆ జట్టు బౌలింగ్ లైనప్ చాలా బలంగా ఉంటుంది. అనుభవమైన బౌలర్లు ఉండటం వారికి కలిసొచ్చే అంశం. ఆసీస్తో పోలిస్తే మా అనుభవం తక్కువే. అయితే, మా దగ్గరా మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్ను మలుపు తిప్పగలిగే బౌలర్లు మా సొంతం. స్టీవ్ స్మిత్ - రబాడ, పాట్ కమిన్స్ - ఐడెన్ మార్క్రమ్ మధ్య మంచి పోరు ఉండటం ఖాయం. మాకు అత్యుత్తమ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ రూపంలో ఉన్నాడు. ఆసీస్పై మరింత ప్రభావం చూపిస్తాడని ఆశిస్తున్నా అని బవుమా తెలిపాడు.

### ఆస్ట్రేలియా ఓపెన్లో నోవాక్ జొకోవిచ్కు

## గట్టి పోటీ ఇచ్చిన నెల్లూరు కుర్రాడు నిశేష్ బసవరెడ్డి...



ఆస్ట్రేలియా ఓపెన్ 2025 టోర్నీ మొదటి రౌండ్లో టెన్నిస్ లెజెండరీ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్తో ఓ 19 ఏళ్ల టీనేజ్ కుర్రాడు తలబడ్డాడు. 10 సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన జొకోవిచ్తో తలబడడం అంటే మామూలు విషయం కాదు... అలాంటిది 19 ఏళ్ల టీనేజర్, నాలుగు సెట్ల పాటు జొకోవిక్ జోరుని నిలువరించి, క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. మొదటి సెట్ గెలిచి, జొకోకి షాక్ ఇచ్చిన అమెరికన్ టెన్నిస్ ప్లేయర్ నిశేష్ బసవరెడ్డి, ఆ తర్వాతి సెట్స్లో కూడా మంచి పోటీ ఇచ్చాడు.. మొత్తానికి ఈ టీనేజ్ కుర్రాడిని 4-6, 6-3, 6-4, 6-2 తేడాతో ఓడించి రెండో రౌండ్లోకి అడుగుపెట్టాడు నోవాక్ జొకోవిచ్...

అమెరికా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ అయినప్పటికీ పేరుని బట్టే నిశేష్, మనోడని అందులోనూ తెలుగువాడని తేటతెలుగులో తెలిసిపోతోంది... 2005, మే 2న కాలిఫోర్నియాలో జన్మించిన నిశేష్ బసవరెడ్డి, తల్లిదండ్రులు ఇద్దరూ తెలుగువాళ్లే. నెల్లూరుకి చెందిన మురళీకృష్ణ, సాయి ప్రసన్న దంపతులు, 1999లో బతుకు తెరువు కోసం అమెరికాకి మకాం మార్చారు... అక్కడే పుట్టి పెరిగిన నిశేష్ బసవరెడ్డి, 2022లో యూఎస్ ఓపెన్ బాయ్స్ డబుల్స్ ఓపెన్ టైటిల్ గెలిచి వెలుగులోకి వచ్చాడు..2024లో ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్గా ఎదిగిన నిశేష్ బసవరెడ్డి, స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో రెండేళ్లు గడిపాడు.

రెండు ఛాలెంజర్స్ టైటిల్స్ గెలిచిన నిశేష్, మరో నాలుగు ఫైనల్స్ ఆడాడు.. 2024లో వరల్డ్ నెం.199వ ర్యాంకు సాధించిన నిశేష్ బసవరెడ్డి, ఈ సీజన్లో 41 మ్యాచుల్లో విజయాలు అందుకున్నాడు.. ఒకే సీజన్లో 40కి పైగా విజయాలు అందుకున్న మూడో అమెరికన్గా రికార్డు క్రియేట్ చేసిన నిశేష్ బసవరెడ్డి, వైల్డ్ కార్డ్గా 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఎంట్రీ ఇచ్చాడు.. నోవాక్ జొకోవిచ్ని ఓడించకపోయినా అతనికి గట్టి పోటీ ఇచ్చిన నిశేష్ పేరు, మున్ముందు ఇదే విధమైన ప్రదర్శన కనబరిస్తే టెన్నిస్ ప్రపంచంలో అతని పేరు మార్మోగిపోవడం ఖాయం..

# సంక్రాంతి శుభాకాంక్షలతో "రాజా సాబ్" వచ్చేశాడు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటి దాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజాసాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా "రాజా సాబ్" సినిమా నుంచి శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పండుగ కళ కనిపిస్తున్న ఈ పోస్టర్‌లో ప్రభాస్ లుక్ ఆకట్టుకుంటోంది. సూపర్ హిట్ సినిమాలు నిర్మిస్తున్న ప్రెస్టీజి యస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజాసాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజాసాబ్" సినిమాను అందరికీ గుర్తుండిపోయేలా రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి.





## శర్వా 'నారి నారి నడుమ మురారి'

చార్మింగ్ స్టార్ శర్వా 37వ మూవీ చశర్వా37, సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్మెంట్స్ పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం జాయ్ ఫుల్ హిలేరియస్ రైడ్‌గా ఉండబోతోంది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ చిత్రానికి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ రివిల్ చేశారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ టైటిల్ సినిమా మెయిన్ బ్యాక్ డ్రాప్‌ని తెలియజేస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ హీరో డైలామాని చూపిస్తుంది. సాక్షి వైద్య, సంయుక్త మధ్య శర్వా గందరగోళ పరిస్థితిలో చిక్కుకున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్‌లో ఇద్దరు అమ్మాయి శర్వా చెవుల్లో అరవడం, అతను చెవులను మూసుకోవడం కనిపిస్తోంది. కాగితాలు ఎగురుతూ గందరగోళం, హ్యూమర్‌ని యాడ్ చేస్తున్నాయి. ఈ సన్నివేశం ఒక లైటర్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం టోన్‌ని సెట్ చేస్తుంది. శర్వా ట్రెండీ దుస్తులలో ఎట్రాక్టివ్‌గా కనిపిస్తుండగా, సాక్షి వైద్య, సంయుక్త ఇద్దరూ మెరుస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ జాయ్ ఫుల్ వైబ్‌ను కనిపిస్తోంది, ఈ చిత్రం యువత, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది.

## "దిల్ రూబా" కొత్త పోస్టర్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా "దిల్ రూబా" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో హీరో కిరణ్ అబ్బవరం జాయ్ ఫుల్‌గా కనిపిస్తున్నారు. లవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా "దిల్ రూబా" ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది.

## మోగ్లీ 2025 నుంచి జాస్మిన్ గా సాక్షి సాగర్ మదోల్కర్



తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్‌రాజ్ మరో ఎమోషనల్ రిచ్ స్టోరీతో వస్తున్నారు. మోగ్లీ 2025 టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో యంగ్ ట్యాలెంటెడ్ రోషన్ కనకాల హీరోగా నటిస్తున్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ TG విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ చిత్రంలో హీరోయిన్ గా డెబ్యుటెంట్ సాక్షిసాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ జాస్మిన్‌గా హీరోయిన్ సాక్షిసాగర్ మదోల్కర్ పాత్రని పరిచయం చేశారు. ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ లుక్‌లో త్రిశూలం పట్టుకొని ఆదిశక్తిగా కనిపించిన సాక్షి మదోల్కర్ ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్‌పై చాలా క్యురియాసిటీని పెంచింది.

## 'లైలా' నుంచి ఫీమేల్ లుక్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఈ సినిమా ఫస్ట్-లుక్ పోస్టర్ ఫస్ట్ సింగిల్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ అమ్మాయి- అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే ను మోడల్ నిరిలీజ్ చేశారు. సంక్రాంతి సందర్భంగా, మేకర్స్ ఫీమేల్ లుక్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్‌లో విశ్వక్సేన్ అని గుర్తించడం కష్టం, ఎందుకంటే అతను అద్భుతమైన మేకప్‌తో అచ్చు అమ్మాయిలా కనిపిస్తున్నారు చుట్టూ తిరుగుతున్న సీతాకోకచిలుకలు ఎగురుతూ, లైలా పెదవులపై వేలుతో నిశ్శబ్దాన్ని వ్యక్తపరిచే సింబాలిక్ ఫోజ్ లో కనిపిస్తుంది. పింక్ కలర్ థీమ్ అమ్మాయి ఎలిగెన్స్‌ని జోడిస్తుంది. లైలా పాత్రలో విశ్వక్ సేన్ అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ కావడం ఆకట్టుకుంటుంది. ఈ సినిమా టీజర్‌ను జనవరి 17న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



## "సంతాన ప్రాప్తిరస్తు" స్పెషల్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్‌తరుణ్‌తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్‌లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.




## మూడో షెడ్యూల్ షూటింగ్‌లో కిల్లర్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా..మరో ఇద్దరు హీరోలుగా విశాల్‌రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమాను రూపొందుతోంది.



## పీపుల్‌మీడియాలో 'బేబీ' ద్వయం

'బేబీ' చిత్రంతో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య ద్వయం సంచలన విజయం సాధించింది. అలాగే '90S' వెబ్ సిరీస్‌తో దర్శకుడు ఆదిత్య హాసన్ ప్రతి కుటుంబానికి చేరువయ్యారు. ఇప్పుడు ఈ ముగ్గురు యువ సంచలనాలతో వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, తమ ప్రొడక్షన్ నెం. 32ని సగర్వంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్మాతలు అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. '90S' సిరీస్‌లో చిన్న పిల్లవాడు ఆదిత్య పాత్ర ఎంతలా ప్రేక్షకుల మనసులను గెలుచుకుందో తెలిసిందే. ఆ పిల్లవాడు పది సంవత్సరాల తర్వాత పెద్దవాడైతే, ఆ పాత్రను ఆనంద్ దేవరకొండ పోషిస్తే, అతనికి ఒక అందమైన ప్రేమ కథ ఉంటే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుంచి ఈ చిత్ర కథ పుట్టినట్లుగా అనౌన్స్‌మెంట్ వీడియోలో చూపించారు. "మీరు టీవీలో మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా చూశారు కదా. ఇప్పుడు థియేటర్లో ఒక మిడిల్ క్లాస్ బాయ్ లవ్ స్టోరీ చూడండి. ఇది నా స్టోరీ, నీ స్టోరీ, కాదు కాదు మన స్టోరీ. మోస్ట్ రిలేటబుల్ లవ్ స్టోరీ." అంటూ వీడియో చివర్లో ఆనంద్ చెప్పిన డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం కామెడీ, రొమాన్స్, ఎమోషన్, డ్రామా కలయికతో అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా రూపొందనుంది.



## 'ఘాటి' దేశీ రాజు



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పం దన వచ్చింది. ఈ చిత్రాన్ని యు.వి. క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. ఇది బ్లాక్ బస్టర్ వేదం విజయం తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్ లో వస్తున్న రెండో సినిమా, అలాగే యు.వి. క్రియేషన్స్‌తో అనుష్కకు నాల్గవ చిత్రం. ఈ చిత్రంలో తమిళ స్టార్ విక్రమ్ ప్రభు దేశీ రాజు అనే లీడ్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నాడు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతని ఫస్ట్ లుక్, పాత్ర గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అతన్ని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. గ్లింప్స్‌లో దట్టమైన అడవులు, కఠిన మైన ఘాట్ ప్రాంతాల గుండా పోలీసులు విక్రమ్‌ను వెంబడిస్తున్నట్లు ప్రజెంట్ చేశారు. తరువాత అతను గూండాలతో ఇంటెన్స్ యాక్షన్ సీన్ ప్యాక్డ్‌గా వున్నాయి. విక్రమ్, అనుష్క తమ బైక్‌లను పక్కపక్కనే నడుపుతూ, ఒకరినొకరు చూసి నవ్వుతూ, వారి పాత్రల మధ్య పవర్ ఫుల్ కెమిస్ట్రీని సూచిస్తూ లైటర్ రొమాంటిక్ టచ్‌తో గ్లింప్స్ ముగుస్తుంది. గ్లింప్స్ హై-ఆక్టేన్ యాక్షన్‌ను ప్రామిస్ చేయడమే కాకుండా, ఒక అద్భుతమైన ప్రేమకథని కూడా చూపుతోంది. ఈ గ్లింప్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా వుంది.

## విజువల్ వండర్ "కుంభస్థలం" టైటిల్ పోస్టర్



ఏకెవస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగమహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్‌రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్‌లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్‌ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్‌లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్, విఎఫ్ఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్ గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు.

## అభిమానికి 'మెలోడీ బ్రహ్మ' రీ - రికార్డింగ్

ప్రముఖ సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా "అభిమాని". ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనేది ఈ చిత్ర ట్యాగ్?లైన్. భూలోకం, యమలోకం నేపథ్యంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు రాంబాబు దోమకొండ. ఎస్?కే రహ్మాన్, కంద సాంబశివరావు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము సంగీతాన్ని (పాటలు) అందిస్తున్నారు. ఈ అభిమాని సినిమాకు మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందిస్తుండటం విశేషం. తాజాగా ఈ సినిమా రీ రికార్డింగ్ పూర్తయ్యింది. ఈ సందర్భంగా ప్రేక్షకులకు మకర సంక్రాంతి విశెస్ తెలియజేసింది మూవీ టీమ్. ఫిబ్రవరిలో "అభిమాని" సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మెలొడీ బ్రహ్మ మణిశర్మ మాట్లాడుతూ - అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. మంచి కంటెంట్ ఇంకా సోషల్ మెసేజ్ కలిగిన అభిమాని మూవీకి అంతే గొప్పగా నేపథ్య సంగీతం కుదిరింది. ఇందులో ఉన్న అంశం ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. ప్రధాన పాత్రలో నటించిన సురేష్ కొండేటి బాగా నటించారు. ఆయన నటన అందరినీ ఆకట్టుకుంటుంది. డైరెక్టర్ దోమకొండ రాంబాబు అనుకున్న కంటెంట్‌ని అదే స్థాయిలో ప్రజెంట్ చేశారు. సురేష్ కొండేటి జర్నలిస్ట్‌గా ఉన్నప్పటి నుండి నాకు పరిచయం అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.